ప్రజాశక్తి

బుధవారం 3 ఏప్రిల్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

కాంగ్రెస్ అభ్యర్థులు వీరే

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో 9 సీట్లకు జాబితా విడుదల

మచిలీపట్నం	అబ్దుల్ మతీన్
గుడివాడ	వడ్డాది గోవిందరావు (రాజేష్)
పెడన	శొంఠి నాగరాజు
అవనిగడ్డ	అందే శ్రీరామ్మూర్తి
పామర్రు (ఎస్‌సి)	డి.వై.దాస్
పెనమలూరు	ఎలిసల సుబ్రహ్మణ్యం
తిరువూరు (ఎస్‌సి)	లాం తాంతియా కుమారి
నందిగామ (ఎస్‌సి)	మంద వజ్రయ్య
మైలవరం	బొల్లా కిరణ్

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో తొమ్మిది నియోజకవర్గాలకు అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించింది. కృష్ణాజిల్లాలో ఆరు నియోజకవర్గాలకు, ఎన్‌టిఆర్ జిల్లాలో మూడు నియోజకవర్గాలకు అభ్యర్థుల జాబితాను మంగళవారం విడుదల చేసింది. కృష్ణాజిల్లాలకు సంబంధించి మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ, గుడివాడ, పామర్రు, పెనమలూరు స్థానాలకు జాబితాను ఖరారు చేసింది. మచిలీపట్నం నుండి అబ్దుల్ మతీన్, గుడివాడ నుండి వడ్డాది గోవిందరావు (రాజేష్), పెడన నుండి శొంఠి నాగరాజు, అవనిగడ్డ నుండి అందే శ్రీరామ్మూర్తి, పామర్రు (ఎస్‌సి) నుండి డి.వై.దాస్, పెనమలూరు నుండి ఎలిసల సుబ్రహ్మణ్యం పోటీ చేయనున్నారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లాకు సంబంధించి తిరువూరు (ఎస్‌సి) నుండి లాం తాంతియా కుమారి, నందిగామ (ఎస్‌సి) నుండి మంద వజ్రయ్య, మైలవరం నుండి బొల్లా కిరణ్ పోటీ చేస్తారు.

పిసిసి అధ్యక్షులు షర్మిలకు పుష్పగుచ్ఛం అందిస్తున్న అవనిగడ్డ అభ్యర్థి అంది శ్రీరామ్మూర్తి

పామర్రుకు మాజీ ఎంఎల్ఎ డి.వై.దాస్

పామర్రు నియోజకవర్గం ఏర్పడిన తర్వాత తొలిసారి 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా డి.వై.దాస్ పోటీచేసి గెలుపొందారు. పామర్రు నుండి ఇప్పటికే ఆయన ప్రచారం ప్రారంభించారు.

షర్మిలను కలిసిన అందే శ్రీరామ్

అవనిగడ్డ : కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ సీటు కోసం నలుగురికి పైగా పోటీ పడ్డారు. అయితే గత పదేళ్ల నుండి నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న అందే శ్రీరామ్మూర్తి వైపు అధిష్టానం మొగ్గుచూపింది. ఆయన ఇడుపులపాయలో షర్మిలను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి కతజ్ఞతలు తెలిపారు. ఆయనను అభ్యర్థిగా ప్రకటించడం పట్ల పార్టీ మండల అధ్యక్షులు దిడ్ల వీర రాఘవులు, మైనార్టీ సంఘం నాయకులు గౌస్, మహిళా నాయకులు జరుగు నాగరాజ్యం హర్షం వ్యక్తం చేశారు.

వరుసగా అబ్దుల్ మతీన్, బొర్రా కిరణ్, డివై.దాస్, వడ్డాది గోవిందయ్య

తాంతియా కుమారి, శొంఠి నాగరాజు, మంద వజ్రయ్య, ఎలిసల సుబ్రహ్మణ్య

1999 నుండి కాంగ్రెస్‌లో ఉన్న అబ్దుల్ మతీన్

మచిలీపట్నం రూరల్ : కాంగ్రెస్ మచిలీపట్నం నియోజకవర్గ అభ్యర్థి అబ్దుల్ మతీన్ 1999 నుండి పార్టీలో చురుగ్గా ఉన్నారు. 2014లో 13వ డివిజన్ కార్పొరేటర్‌గా పోటీ చేశారు. 2014 నుండి 2020 వరకు కాంగ్రెస్ మచిలీపట్నం పట్టణ అధ్యక్షునిగా వ్యవహరించారు, 2019 ఎన్నికల్లో పెడన నియోజకవర్గ పరిశీలకునిగా వ్యవహరించారు. అదే ఎన్నికల్లో కష్ణాజిల్లా ప్రచార కమిటీ చైర్మన్‌గానూ ఉన్నారు. ప్రస్తుతం ఆయన కష్ణా జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా, అడ్మినిస్ట్రేషన్ మీడియా, నగర కాంగ్రెస్ అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు.

(మిగతా 6లో)

వైసిపి, టిడిపి శ్రేణుల ఘర్షణ

నలుగురికి గాయాలు

గాయపడిన వారు

ప్రజాశక్తి- నందిగామ : ఎన్నికల ప్రచారంలో టిడిపి, వైసిపి నేతల కవ్వింపులతో కార్యకర్తలు గాయాల పాలవుతున్నారు. దీంతో నందిగామలో తరచూ ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం స్థానిక 12వ వార్డులో ఎంఎల్ఎ మ్నొండితోక జగన్ మోహన్ రావు ప్రచారం చేస్తున్నారు. పక్కవీధిలో వైసిపి, టిడిపి కార్యకర్తలు తారసపడి కవ్వింపు వ్యాఖ్యలు చేసుకున్నారు. మూడు రాజదానులపై ఎంఎల్ఎ సమాధానం చెప్పి ఓట్లు అడగాలని టిడిపి కార్యకర్తలు నిలదీయం, తమ పార్టీ విధానం ప్రకారం నడుచుకుంటామని వైసిపి కార్యకర్తలు ఎదురు సమాధానం చెప్పటంతో ఆ రెండు పార్టీ కార్యకర్తల మధ్య మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. ఈఘర్షణలో టిడిపి కార్యకర్తలు నల్లాని కిషోర్, నల్లాని నరసింహారావు, అలాగే వైసిపి కార్యకర్తలు వినుకొండ రామారావు, షేక్ ఖాజా గాయపడ్డారు. ఈ నలుగురికి నందిగామ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స అందించారు. టిడిపి కార్యకర్త నల్లాని కిషోర్ తీవ్రంగా గాయపడటంతో విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. స్వల్పంగా గాయపడిన నల్లాని నరసింహారావు, వినుకొండ రామారావు, షేక్ ఖాజా నందిగామ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

దాడి హేయం : మాజీ ఎంఎల్ఎ సౌమ్య

టిడిపి నేత నల్లాని కిశోర్‌పై దాడిని నందిగామ మాజీ ఎమ్మెల్యే సౌమ్య ఖండించారు. స్థానిక డివిఆర్ ఏరియా ప్రభుత్వాస్పత్రిలో పలువురు పట్టణ టిడిపి కౌన్సిలర్లు, ఆ పార్టీ నేతలతో కలిసి కిషోర్‌ను ఆమె పరామర్శించారు. ఈసందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ప్రశ్నిస్తే భౌతికదాడులు చేస్తారా, ఎన్నికల ప్రచారంలో మూడు రాజధానులకు మీరు మద్దతు తెలియజేశారని కిషోర్ ప్రస్తావించడం తప్పా అని ప్రశ్నించారు. ఈ సంఘటనకు ఎంఎల్ఎ, ఎంఎల్‌సి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నిందితులపై 307 సెక్షన్ కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆస్పత్రి పోలీసు ఔట్‌పోస్ట్ వద్ద టిడిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : ఎంఎల్‌సి

టిడిపి కార్యకర్తల దాడిలో గాయపడి నందిగామ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైసిపి కార్యకర్తలు వినుకొండ రామారావు, షేక్ ఖాజాను ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్ పరామర్శించారు. దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్‌రావుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక భౌతికదాడులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. నిందితులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ యాక్ట్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఆస్పత్రి వద్ద ఆరుణ్‌కుమార్

పరామర్శిస్తున్న తంగిరాల సౌమ్య

'హాలివుడ్' మూత ?

● నిరుద్యోగుల నుండి డిపాజిట్లు వసూలు ● ఉద్యోగమిచ్చి తర్వాత తొలగింపు

ప్రజాశక్తి - గన్నవరం : ఉద్యోగాల పేరుతో యువకుల నుంచి డబ్బులు వసూలు చేసి ఆ తర్వాత బోర్డు తిప్పేసే కంపెనీల జాబితాలోకి గన్నవరం మేధా టవర్స్‌లో నడుస్తున్న హాలీవుడ్ డిజిటల్ విఎఫ్ఎక్స్ స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ చేరనుంది. వేలాది మంది వద్ద నుండి శిక్షణ పేరుతో రూ.70 వేల నుంచి రూ.1.25 లక్షల వరకు వసూలు చేసి చివరకు ఉద్యోగం ఇవ్వకుండా కొంతమందినీ, ఆరు నెలలు ఉద్యోగం చేసిన తర్వాత ఎంతో మందిని ఇంటికి పంపింది. కోట్లాది రూపాయలు దండుకున్న రోటోమాక్ ప్రైవేట్ కంపెనీ యాజమాన్యం తన బినామీగా ఉన్న హాలీవుడ్ కంపెనీ బోర్డు తిప్పేయడానికి సిద్ధమైంది. వివరాల్లోకి వెళితే.. ఏడాది క్రితం కష్ణాజిల్లా కేసరపల్లి మేధా టవర్స్‌లో హాలివుడ్ డిజిటల్ విఎఫ్ఎక్స్ స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేశారు. ఈ హాలివుడ్ కంపెనీ ప్రధానంగా సర్వీసెస్, మోషన్ పిక్చర్ వీడియో టెలివిజన్ ప్రోగ్రామ్ ప్రొడక్షన్ సౌండ్ రికార్డింగ్, మ్యూజిక్ పబ్లిషింగ్ వంటి పనులు చేస్తుంది. అలాగే చలనచిత్రం పోస్ట్ ప్రొడక్షన్ లాంటి పనులు అక్కడ జరుగుతాయి. ఈ పనులు చేయడానికి కంపెనీలో 350 మందికి ఉద్యోగాలిచ్చారు. ఒక్కొక్కరికి రూ.10 వేల నుండి రూ.12వేల వరకు జీతంగా చెల్లిస్తున్నారను. ఆరు నెలలపాటు కంపెనీ తన కార్యకలాపాలను కొనసాగించింది. ఆ తర్వాత 200 మందికి ఉద్వాసన పలికింది. మిగిలిన 150 మందిలో 72 మందిని వేరే కంపెనీలకు వెళ్లాలని చెప్పి బయటకు పంపింది. ఇంకా 78 మంది ఈ కంపెనీలో పని చేస్తున్నారు. వీరిలో మరో 40 మందిని బయటకు పంపేందుకు రంగం సిద్ధం చేసింది. వీరంతా స్థానికులు కావడంతో తాము బయటకు వెళ్లిపోవాలంటే కట్టిన డిపాజిట్ సొమ్మును వెనక్కి ఇచ్చేయాలని అడ్డం తిరిగారు. ఆందోళనకు పూనుకున్నారు. దీంతో కంపెనీ బోర్డు తిప్పేసే వ్యవహారం బయటపడింది. ఉద్యోగాలు చేస్తున్న వారితోపాటు మానేసిన వారు కూడా రంగంలోకి వచ్చి తమకు డబ్బులు చెల్లించాలని కంపెనీ వారిపై ఒత్తిడి చేస్తున్నారు. రోటోమాక్ అనే సంస్థ అమెరికా, జపాన్, జర్మనీ వంటి దేశాలతోపాటు పూణే, బెంగళూరు, పాట్నా, హైదరాబాద్, విజయవాడలో బ్రాంచిలను కలిగి ఉంది. నిరుద్యోగ యువకులకు విఎఫ్ఎక్స్‌లో ఆరు నెలలపాటు శిక్షణ ఇచ్చి, నేరుగా ఉద్యోగాలు చూపుతామని, అందుకుగాను లక్ష రూపాయల వరకు డిపాజిట్ తమకు చెల్లించాలని చెప్పి వేలాది మంది నుంచి డబ్బులు వసూలు చేసింది. హైదరాబాదులో డబ్బులు కట్టిన వారికి శిక్షణ ఇచ్చి ఆ తర్వాత తమ కంపెనీల్లోకి ఉద్యోగం నిమిత్తం పంపుతారు. ఆరు నెలల తర్వాత ఉద్వాసన పలుకుతారు.

నన్నూ తొలగించారు : కంపెనీ హెచ్ఒడి

హాలీవుడ్ కంపెనీ తాత్కాలికంగా నష్టాల్లోకి వెళ్లింది. వర్క్ ప్రొడక్షన్ తగ్గడం వల్ల సిబ్బందిని నిలుపుదల చేయాల్సి వస్తోంది. బాధిత యువకులు ఆందోళన చేశారనే సాకుతో తనను హెచ్ఒడిగా కంపెనీ తొలగించింది.

నేటి నుంచి పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీపై ఎట్టకేలకు పీటముడి వీడింది. సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉన్న వాలంటీర్లను పక్కనపెట్టి గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా మాత్రమే పంపిణీ చేయాలని ఎన్నికల సంఘం సూచించింది. ఈ ఆదేశాలకు అనుగుణంగా బుధవారం నుంచి పింఛన్ల పంపిణీకి జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంది. జిల్లాలో 36,230 మందికి సచివాలయ సిబ్బంది ఇళ్లకు వెళ్లి పెన్షన్ అందించనున్నారు. మిగిలిన లబ్ధిదారులు వారి నివాస సమీపంలోని సచివాలయాల వద్దకు వెళ్లి పెన్షన్లు తీసుకోవాల్సి ఉంటుంది.

వీడని రాజకీయ నీడ !

వాలంటీర్ల వ్యవస్థను అధికార వైసిపి రాజకీయ పావుగా మార్చుకుంటోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే పింఛన్ల పంపిణీ బాధ్యతల నుంచి వాలంటీర్లను ఎన్నికల సంఘం తప్పించింది. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పింఛన్లు పంపిణీ చేసే క్రమంలోనూ పింఛన్లు అందుకునే లబ్ధిదారులు వాలంటీర్లు, అధికార పార్టీ నేతలు సహకరించాలని వైసిపి నేతలు మౌఖిక ఆదేశాలు జారీ చేస్తున్నారు. మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య వాలంటీర్లకు, పార్టీ కార్యకర్తలకు వాట్సప్ ద్వారా పంపిన వాయిస్ రికార్డు సందేశం బహిర్గతమయింది. దీనిపై ప్రతిపక్ష టిడిపి నేతలు ఆరోపిస్తున్నారు. రాజకీయ నీడ పడకుండా పింఛన్ల పంపిణీకి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

రంజాన్ దీక్షల వేళలు

ఇఫ్తార్ : బుధవారం సాయంత్రం 6.34

సహర్ : గురువారం ఉదయం 4.46

తాగునీటి సమస్య, వడదెబ్బ నివారణపై సమీక్ష

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిడిఒ, పిఆర్ అండ్‌ఆర్‌డి, మెడికల్ ఆఫీసర్, ఎఇఆర్ డబ్ల్యూఎస్, ఎంఇఒ, ఎస్‌పిఒ, ఎపిఎం, అధికారులతో వేసవిలో తాగునీరు సమస్యలు, వడదెబ్బ నివారణ చర్యల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో ఉన్న 135 పంపులలో 25 పంపులు రిపేర్లు ఉన్నాయని, సీజనల్ పంపులు రెండు మూడు కంటే లేవని సోలార్ ఆధారిత బోరు స్కీములు 8 ఉన్నాయని, సోలార్ ఆధారిత పంపు రిపేర్లను పంచాయతీ కార్యదర్శులు చేయించుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఎంపీ యుపిఎస్ చిలుకూరు లో బోరు మోటర్ రిపేరు ఎంపీపీ ఎస్ జూపూడిలో బోర్ ఫ్లషింగ్ చేయాలని 8 చేతిపంపులకు ఫ్లషింగ్ అవసరం ఉందని ఎంఈఓ తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు వడదెబ్బ నివారణ చర్యలు పట్ల అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని నీడకు తీసుకెళ్లి తడి బట్టతో అరికాలు చేతులు తుడవాలని, చిన్న పిల్లలైతే పొట్ట మీద తడి బట్ట వేయాలని సూచించారు. ఓఆర్ఎస్, ఉప్పు కలిపిన మజ్జిగ మెల్లమెల్లగా తాగించాలని 108 పిలవాలని, తెల్లని దుస్తులు ధరించాలని తలకు హ్యాటు గొడుగుతో వెళ్లాలని మెడికల్ ఆఫీసర్ ఏపీవో ఎంపిఎంలను ప్రదేశాల్లో కూలీలు మంచినీటిని ఓఆర్ఎస్ ను కలిగి ఉండేలా పనివేళలో ఉదయం ఏడు గంటల నుంచి 10:30 వరకు సాయంత్రం నాలుగు గంటల తర్వాత ఉండేలా చూసుకోవాలన్నారు. వడదెబ్బని వానికే చేయవలసిన పనులు చేయకుండా పనులు కరపత్రాలు ద్వారా ఇతర రూపాల్లో విస్త ప్రచారం కల్పించాలని తెలిపారు.

సమీక్షలో పాల్గొన్న ఎంఇఒ, తదితరులు

పేటలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని 30వ వార్డు ఎన్ఎస్‌పి క్వార్టర్స్‌లో మంగళవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక టిడిపి నేతలతో కలిసి జగ్గయ్యపేట నియోజకవర్గం టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్ ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ సూపర్ సిక్స్ క్యాలెండర్‌ను అందజేశారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: తెలంగాణకు చెందిన 525 మద్యం సీసాలను జగ్గయ్య పేట ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ మణికంఠరెడ్డి స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమం లో ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, ఒక బైక్, ఒక ఫోన్‌ను సీజ్ చేశారు. మండలం లోని గరికపాడులో మంగళవారం వ్యవసాయ మార్కెట్ చెక్‌పోస్ట్ వద్ద తెల్లవారు జామున 4 గంటల సమయానికి వాహనాలు తనిఖీ చేస్తుండగా పాత నిందితుడు మంగళంపల్లి ప్రకాషరావు హీరో గ్లామర్ మీద తెలంగాణా నుండి వచ్చుచుండగా ఆ సమయంలో వాహనాలను తనిఖీలు చేస్తుండగా సీటు కింద తెలంగాణాకు చెందిన 115 మద్యం సీసాలను గుర్తించి విచారించారు. వాటిని కోదాడలోని రామాపురం క్రాస్‌రోడ్‌కు, జగ్గయ్యపేట పట్టణం విలియంపేటకు చేర్చుస్తున్నట్లు తెలిపారు. వాటిని విలియంపేటకు చెందిన 6 గురు వ్యక్తులకు అనగా సందా రాధిక, మారేపల్లి రాజు(క్రీస్తు రాజు), పగిడిపల్లి రాము, తిరువలమ్మ(బుజ్జి), మల్లెల నాగమణి, ఏసుపోగు మేరీలకు సరఫరా చేస్తున్నారు. ఆ ఆరుగురిని అరెస్ట్ చేసి మొత్తం 525 తెలంగాణా మద్యం సీసాలను సీజ్ చేశారు.

స్వాధీనం చేసుకున్న మద్యం...

రేపు ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : కొండపల్లిలో మైలవరం నియోజకవర్గ జనసేన ఇన్చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) ఆధ్వర్యంలో జరిగే జనసేనపార్టీ ఆత్మీయ సమావేశానికి ప్రతి ఒక్కరూ తరలి రావాలని మండల అధ్యక్షుడు చాపలమడుగు కాంతారావు పిలుపునిచ్చారు. గురువారం జరగబోయే ఈ కార్యక్రమంలో మండల, గ్రామాల అధ్యక్షులు, సభ్యులు జనసైనికులు, వీరమహిళలు కదలి రావాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జనసేన, బిజెపిలు బలపరిచిన టిడిపి ఉమ్మడి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివానథ్ (చిన్ని), మైలవరం నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ విచ్చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ సీనియర్ నాయకులు పాములపాటి సుందరరామిరెడ్డి, మండల నాయకులు తోట క్రాంతిబాబు, కొండపల్లి మణికంఠ, రామకృష్ణ, కళ్యాణ్, జనసైనికులు పాల్గొన్నారు.

డొంక రోడ్డు అభివృద్ధికి కృషి : మధు

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి మండలంలోని మక్కపేట, కన్నెవీడు గ్రామాల మధ్య పదుల సంవత్సరాల క్రితం ఉన్న డొంక రోడ్డును అభివృద్ధి చేస్తానని జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కరిసే.మధు తెలిపారు. ఈ డొంక రోడ్డుని ప్రతిరోజు ఇరు గ్రామాల రైతులు, బాటసారులు, వ్యవసాయ కూలీలు, వ్యవసాయ, వ్యాపార పనులు నిమిత్తం ప్రతినిత్యం రాకపోకలు సాగిస్తుంటారన్నారు. అంతేకాకుండా అప్పుడప్పుడు స్మశాన వాటికకు వెళ్లే వారు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, డొంక రోడ్డు సక్రంగా లేకపోవడంతో ఇరుకుగా, రెండువైపులా ముళ్ళ కంచెలతో మూసుకుపోయి రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జై భీమ్ రావ్ భారత్ పార్టీ "కోటు" గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే, మొదటిగా ఈ డొంక రోడ్డు నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో రైతులకు, బాటసారిలకు అందరికీ ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తానని మధు అన్నారు.

పోలీసుల కవాతు

ప్రజాశక్తి- నందిగామ : జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు మంగళవారం నందిగామలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. నందిగామ ఎ.సి.పి. బి.రవికిరణ్ ఆధ్వర్యంలో నందిగామ టౌన్ ఇన్స్పెక్టర్ జె.ఆర్.కె.హనిష్ , ఎస్ఐలు, సుమారు 100 మంది సివిల్, ఏఆర్ పారామిలటరీ బలగాలు, ఎపిఎస్‌పి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.సి.పి.రవికిరణ్ మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని, నిర్భయముగా భయపక్షపాతాలు లేకుండా ఉండేందుకు పోలీసులు ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటారని తెలిపారు. ప్రజలు ఎటువంటి అపోహలకు గురికావద్దని, ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు.

కవాతు నిర్వహిస్తున్న నందిగామ పోలీసులు

నందిగామలో సౌమ్య ప్రచారం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలోని ఒకటి, ఏడు వార్డుల్లో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య ప్రచారం ప్రారంభించారు. ముందుగా రామాలయం, శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం టిడిపి, జనసేన, బిజెపి కూటమికి ప్రజల్లో లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. పట్టణంలో వైసిపి పాలనలో అవినీతి తప్ప మరేం అభివృద్ధి లేదన్నారు. వాలంటీర్ వ్యవస్థ కొనసాగుతుందన్నారు. పలువురు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు, మాజీ ఎంఎల్ఎ సౌమ్య

ప్రమాదవశాత్తు కింద పడి వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రమాదవశాత్తు కింద పడిపోయి తీవ్రంగా గాయపడి ఒక వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలోని భీమవరం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... భీమవరానికి చెందిన పొడుగు ఈశ్వరమ్మ (60) తన ఇంటి పక్కనే ఉన్న మరో వ్యక్తితో కుర్చీలో కూర్చొని వివాదం ఆడుతూ ఆవేశంతో కుర్చీ లోనుంచి లేచే సమయంలో తల తూలి కింద పడిపోయింది. ఆ సమయంలో బండరాయి తలకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది . ఆమెకు భర్త, ఇద్దరు కుమారులున్నారు. భర్త చిట్టిబాబు ఫిర్యాదు మేరకు వత్సవాయి ఎస్సై అభిమన్య చేసినట్లు తెలిపారు.

టీచర్ స్వరూపరాణి అంత్యక్రియలు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామలో సోమవారం వడదెబ్బకు గురై మతి చెందిన శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల ఉపాధ్యాయిని కొత్త స్వరూప అంత్యక్రియలు మంగళవారం కుటుంబ సభ్యులు రోదనలు,బంధువుల ఆందోళనలు మధ్య జరిగాయి. స్వరూప భర్త నాగేశ్వరరావు కరోనా సమయంలో మృతి చెందారు. తల్లి దండ్రులు ఇద్దరు కుమార్తెలు రేణు శ్రీ, నయన శ్రీ అనాథలవటంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. పెద్ద కుమార్తె ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ విజయవాడలో చదువుతుండగా, చిన్న కుమార్తె పదో తరగతి పరీక్షలు రాసి ఫలితాలు కోసం ఎదురు చూస్తుంది. ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్, మైలవరం ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాద్, నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్‌మోహన్ రావు, మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య, పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. స్వరూప అంత్యక్రియలలో ప్రజలు, బంధువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పెన్షన్లు ఇంటింటికీ పంపిణీ చేయాలి

సిపిఎం ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ సత్యబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పెన్షన్ల పంపిణీ వెంటనే చేపట్టాలని ఇంటింటికి సచివా లయం సెక్రెటరీలు ద్వారా ప్రభుత్వ సిబ్బంది ద్వారా అందించాలని కోరుతూ పెన్షన్ దారులు నిరసన వ్యక్తం చేశారు. 50 డివిజన్ గొల్లపాలెం గట్టు ప్రాంతంలో బుధవారం సిపిఎం ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడారు. వాలంటరీ వ్యవస్థను స్వార్థ రాజకీయాల కోసం వినియోగించడం వల్ల ఎన్నికల కమిషన్ పెన్షన్‌లో పంపిణీ వాలంటరీ కాకుండా ప్రభుత్వ సిబ్బంది చేత చేయమని ఇచ్చిన ఆదేశాలను అమల్లో పెన్షన్ దారుణం ఇబ్బంది పెట్టేలా ముందస్తుగా పెన్షన్ డబ్బులు డ్రా చేయకుండా బ్యాంకు సెలవులని అబద్ధాలు చెప్పడం అన్యాయమన్నారు. మార్చి 31 ఆదివారం కూడా బ్యాంకులు పనిచేశాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర్ కమిటీ సభ్యులు ఈ రాజు పెన్షన్ దారుల సంఘ నాయకులు సిహెచ్.దుర్గారావు, ఎం.నూకమ్మ, రామారావు, రజియాబి. కె.లక్ష్మణరావు, బి.దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** అర్హులైన వారందరికీ పెన్షన్లను ఇంటి వద్దనే పంపిణీ చేయాలని మైలవరం టిడిపి ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఒకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిఎం జగన్ వల్లే పెన్షన్లు సకాలంలో ఇవ్వలేకపోతున్నారని ఆ నెపాన్ని టిడిపిపై రుద్దుతున్నారన్నారు. **జగ్గయ్యపేట :** లబ్ధిదారులకు ఇళ్ల వద్దనే పెన్షన్ అందించాలని ఈనెల 5వ తేదీలోపు పెన్షన్లు పూర్తి చేయాలని చిలకల్లు ఎంపిడిఒ, జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్‌లకు జగ్గయ్యపేట నియోజకవర్గం టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, కట్టా వెంకట నరసింహారావు, మైనేని రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** కూటమి నాయకులు ఎంపిడిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తోకల సుమ ఎస్సీ మోర్చా విస్సన్నపేట మండల అధ్యక్షులు లాం కొండరావు, టిడిపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** మైలవరం ఎమ్మెల్యే, టిడిపి ఉమ్మడి అభ్యర్థి వసంత వెంకట కృష్ణప్రసాదు ఆదేశాల మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఉమాదేవికి పేదలకు పింఛన్లు చేయాలని కోరుతూ టిడిపి శ్రేణులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామినేని రాజశేఖర్ (రాజా), మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు, టీడీపీ నాయకులు వేముల శ్రీను, రామకృష్ణ, బొంతా గంగరాజు, తదితరులు పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు :** రాష్ట్రంలో వద్ధాప్య వికలాంగుల వితంతువుల పెన్షన్లు సచివాలయాల దగ్గర కాకుండా ప్రతి పెన్షన్ దారుని ఇంటికి వెళ్ళి సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్లు పంపిణీ చేయాలని మంగళవారం మాజీ జడ్పిటిసి గజ్జి కష్ణమూర్తి మండల పరిషత్ అభివద్ధి అధికారికి వినత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు మాజీ గ్రామతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నల్లపునేని కొండ గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు. **నందిగామ :** పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే కొనసాగించాలని సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి పంపిణీ చేయాలని మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపిడిఒకు వినతిపత్రం అందజేశారు. నందిగామ మండల తెలుగుదేశం పార్టీ సమర్పించారు. ఈ సందర్భంగా టిడిపి మండలం అధ్యక్ష కార్యదర్శులు వీరంకి వీరస్వామి, తోట నాగమల్లేశ్వరరావు, మాజీ ఎంపీపీ మన్నే కళావతి తదితర నాయకులు పాల్గొన్నారు.

వన్‌టౌన్‌లో నిరసన తెలుపుతున్న సత్యబాబు, వృద్ధులు

విస్సన్నపేటలో వినతిపత్రం అందజేస్తూ...

మరోసారి బిజెపి వస్తే వినాశనమే : సిపిఎం

ప్రజాశక్తి-బంటుమిల్లి: బంటుమిల్లి గుండాబత్తుల ఆంజనేయులు స్మారక భవనంలో మంగళవారం పెడన నియోజవర్గ సిపిఎం సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం పెడన పట్టణ కమిటీ సభ్యులు పంచుల నరసింహారావు అధ్యక్షత వహించగా రాష్ట్ర నాయకులు మాగంటి హరిబాబు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మరొకసారి అధికారంలోకి వస్తే భారతదేశ రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉందన్నారు. లౌకికవాదం పోయి మనువాదం వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెడుతున్న విధానాలను తిప్పికొట్టాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపిలు బిజెపికి తాకట్టు పెడుతున్నాయన్నారు. రానున్న ఈ పార్టీలను ఓడిస్తేనే రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా ఫోరమ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాజేటి శివశ్రీనివాసరావు, గౌరిశెట్టి నాగేశ్వరరావు, లంకదాసు అజయ్‌గోష్, పొదిలి వెంకన్న, బొడ్డు నాగరాజు, మాజేటి పద్మ, వి.రాంబాబు, నాగిశెట్టి కృష్ణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు హరిబాబు

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-పెదపారుపూడి
మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు, టిడిపి, బిజెపి, జనసేన పార్టీల కూటమి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వల్లభనేని బాలశౌరి, పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజాలు పామర్రు పట్టణంలోని మసీదులో జరుగుతున్న ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మత పెద్దలు మహమ్మద్ ఇస్మాయిల్ తదితర మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

పెన్షనర్లు చంద్రబాబును నమ్మే స్థితిలో లేరు : దాసరి

ప్రజాశక్తి-ఘంటసాల : ఎన్నికల జిమ్మిక్కుల చేయడంలో ఆరితేరిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి పెన్షనర్లను మోసం చేసేందుకు ముందుకు రావడం హస్యాస్పదంగా ఉందని చిట్టూర్పు వైసిపి దాసరి కుటుంబరావు అన్నారు. ఘంటసాల మండలం చిట్టూర్పులో మంగళవారం సాయంత్రం మీడియా సమావేశంలో కుటుంబరావు మాట్లాడుతూ టీడీపీ గత ఎన్నికల్లో రైతు రుణమాఫీ చేస్తాం బ్యాంకుల్లో ఉన్న నగలు తీసుకోవద్దు అంటూ ప్రచారం చేసి రైతులందరిని నట్టేట ముంచారన్నారు. మరలా ఎన్నికల్లో గెలిచేందుకు బీజేపీ, జనసేనతో పొత్తులు పెట్టుకోవడమే కాక వద్ధులకు ఇచ్చే పెన్షన్ రూ.4 వేలకు పెంచుతానని చెప్పడం హస్యాస్పందమన్నారు. పెన్షనర్ల పై అంతప్రేమ ఉంటే వలంటీర్ల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్ల ఇవ్వడాన్ని ఎందుకు వ్యతిరేకించారని ప్రశ్నించారు. చంద్రబాబు ముఠాతో పెన్షనర్లను ఇబ్బందులకు గురిచేస్తూ ఎన్నికల ప్రచారంలో పెన్షన్ రూ.4వేలకు పెంచుతా అంటూ మోసపూరిత ప్రకటనలు ప్రతి గమనిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయం తథ్యమని, మరలా అవ్వాతాతలకు ఇంటివద్దకే వెళ్లి తలుపుతట్టి తెల్లవారుజామునే వలంటీర్లు పెన్షన్ అందించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కుటుంబరావు తెలిపారు. ఈ సమావేశంలో వైసిపి నేతలు మల్లుపెద్ది శివాజి, పరుచూరి నారాయణరావు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి : బాలశౌరి

ప్రజాశక్తి-పెదపారుపూడి: నియోజకవర్గ కేంద్రమైన పామర్రు పాలసీతల కేంద్రంలో టిడిపి, జనసేన, బిజెపిల ఆత్మీయ సమ్మేళనం టిడిపి కూటమి నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు ప్రస్తుత కూటమి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వల్లభనేని బాలసౌరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. త్వరలో జరగబోతున్న సార్వత్రిక ఎన్నికలను దష్టిలో పెట్టుకుని మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు చేయవలసిన పనులు, తీసుకోవలసిన జాగ్రత్తలు, పార్టీని విజయ పదంలో నడిపించడానికి, గెలిపించడానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికులుగా పని చేయాల్సిన అవసరం ఎంతో ఉందని బాల సౌరి కూలంకుషంగా కార్యకర్తలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం ఏర్పాటు చేయాలని వినతి

జోగి రమేష్‌కు సమస్యను వివరిస్తున్న సిపిఎం నాయకులు

పెనమలూరు: తాడిగడప కార్మిక నగర్-1లోని ఇరిగేషన్ స్థలంలో బీసీ కళ్యాణ మండపం ఏర్పాటు చేయాలని మంత్రి జోగి రమేష్‌ను సిపిఎం ఆధ్వర్యంలో స్థానికులు కలిసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ బిల్డింగ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఎంతో కొంత కార్మికుల కుటుంబాలకు ఉపయోగపడుతుందన్నారు. పేదలకు ఉపయోగపడే విధంగా బిసి కల్యాణ మండపం త్వరగా నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాతాళ లక్ష్మి, సిహెచ్.రాంబాబు, సింహాచలం, పుసులూరి సత్యనారాయణ, ఉప్పాడ ఈశ్వరి, సిహెచ్ భవానీ, సిహెచ్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేయాలి : టిడిపి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ప్రభుత్వం ప్రతి నెలా ఒకటో తేదీన అందించే వృద్ధాప్య పింఛన్లు సచివాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని మండల టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీవో నాగేశ్వరావుకు వినతి పత్రం అందజేశారు. ప్రతినెల వాలంటీర్ల ద్వారా పంపిణీ చేసే వద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు వాలంటీర్లు లేకపోవడంతో పింఛన్ల పంపిణీ జరగలేదన్నారు. గ్రామాల్లోని ఆయా సచివాలయ సిబ్బందిచే పింఛన్ల పంపిణీ వెంటనే చేపట్టాలని టిడిపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జంగం మోహన్ రావు, నాయకులు ఈడే మోహన్, సమ్మిట సాంబయ్య, చిట్టిబాబు, నవాబు, గోపాల్, పరంధామయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ: తక్షణమే ప్రభుత్వ సిబ్బంది ద్వారా ఇంటింటికి పెన్షన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అవనిగడ్డ టిడిపి నాయకులు ఎంపీడీవో ఎం మరియాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీ పై ఎన్నికల సంఘం ఎటువంటి ఆంక్షలు పెట్టలేదన్నారు. రాజకీయ స్వప్రయోజనాల కోసం వైసిపి ప్రభుత్వం వృద్ధులతో ఆడుకుంటుందన్నారు. వృద్ధులు వికలాంగులు ఇబ్బంది పడకుండా వారి ఇంటి వద్దనే పింఛను పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాసం చిట్టిబాబు, కర్ర సుధాకర్, ఘంటసాల రాజమోహన్రావు, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, ముళ్లపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ఏర్పాటు చేయరూ..!

ప్రజాశక్తి-పెడన: భానుడు భగభగ మండుతుంటే గుక్కెడు తాగునీరు కూడా అందించలేదు దౌర్భాగ్య పరిస్థితి దాపురించింది. కనీసం వేసవి తాపాన్ని ఉపశమనం కలిగించేందుకు గ్లాసు నీరు కూడా ఏర్పాటు చేయలేని పాలకులు, అధికారులపై ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. పురపాలక సంఘంలోని 23 వార్డుల్లో కాకుండా పరిసర ప్రాంతాల నుంచి కూడా నిత్యం వేలాదిమంది ప్రజలు రాకపోక కొనసాగిస్తుంటారు. అయితే వేసవి కాలంలో ఎండలు మండుతుంటే కనీసం చలివేంద్రాలను ఏర్పాటు చేసి గుక్కెడు మంచినీటిని కూడా పురపాలక సంఘం ఏర్పాటు చేయకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే రానున్న వేసవిని దష్టిలో ఉంచుకొని పట్నంలో పలుచోట్ల చలివేంద్రాలు నిర్వహించేందుకు ఫిబ్రవరి లో జరిగిన మున్సిపల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ఇందుకు లక్షన్నర ఖర్చు అవుతున్నట్లు అంచనాలు కూడా వేశారు. వీటిని మున్సిపల్ జనరల్ ఫండ్స్ నుంచి కేటాయించేందుకు అనుమతులు కూడా ఇచ్చారు. కానీ నేటికీ పట్నంలోని ఒక్క చలివేంద్రం కూడా ఏర్పాటు చేయకపోవడం గమనార్హం.

కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి : యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం: ఓట్ల పోలింగ్‌లో బూత్ లెవెల్ కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని టిడిపి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మంగళవారం ముస్తాబాద్, కేసరపల్లి చిన్న ఆవుటపల్లి,దావాజీగూడెం, గ్రామాల్లోని బూత్ లెవెల్ కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సలహాలు ఇచ్చారు. ఓటర్లను చైతన్యపరిచి ఓటు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం సావరగూడెం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు ఎస్. దుర్గాప్రసాద్ , గణేష్, మరి కొంతమంది టీడీపీలో చేరారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం వారికి గన్నవరం నియోజకవర్గ టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నవోదయకు వినయ్‌కుమార్ ఎంపిక

ప్రజాశక్తి-పమిడిముక్కల: అయినపూరు ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న వినయ్‌కుమార్ ఆరో తరగతి నవోదయ పాఠశాలకు ఎంపికయ్యారని పమిడిముక్కల మండల విద్యాశాఖ అధికారి ఎస్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, తల్లిదండ్రులు ప్రసన్న కుమార్, ప్రత్యక్ష శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుల గిరిలను అభినందించారు.

13వ వార్డులో నాని ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-గుడివాడ: పట్టణంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఎన్నికల ప్రచారం 7వ రోజుకు చేరుకుంది. మంగళవారం 13వ వార్డులో ఎమ్మెల్యే నాని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు మండలి హనుమంతరావు, పాలేటి చంటి, దుక్కిపాటి శశిభూషణ్, ఎంవి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

గురుకులాల్లో అడ్మిషన్ల గడువు పెంపు

ప్రజాశక్తి - విజయవాడ : ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువును ఈ ఏడాది మార్చి 31వ తేదీ నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు పొడిగించినట్లు ఎపి గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఆర్.నరసింహారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో 5,6,7,8 తరగతుల్లో మిగిలిపోయిన సీట్లు (బ్యాక్ లాగ్ సీట్లు), ఇంటర్, డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన ఎపిఆర్ఎస్ సెట్-2024లకు దరఖాస్తు గడువును ఈ నెల 5వ తేదీ వరకు పొడిగించినట్లు ఆయన పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు ఏప్రిల్ 5 లోపు హెచ్‌టిటిపిఎస్://ఎపిఆర్ఎస్.ఎపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా పంపించాలని నరసింహారావు కోరారు.

బాలల పుస్తక దినోత్సవం

విజయవాడ : ఠాగూర్ స్మారక గ్రంథాల యంలో అంతర్జాతీ య బాలల పుస్తక దినోత్సవం బుధ వారం నిర్వహిం చారు. కార్యక్రమంలో భాగంగా బాలల పుస్తకాలు ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థుల చేత పుస్తకాలు చదివించారు. గ్రంథాలయ అధికారి కె.రమాదేవి మాట్లాడుతూ 'పుస్తకం అమ్మలా లాలిస్తుంది, నాన్నలా ఆదరిస్తుంది, బోధకుడిలా బోధిస్తుంది, స్నేహితుడిల అక్కున చేర్చుకుంటుందన్నారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో గానీ మంచి పుస్తకం కొనుక్కో, మంచి పుస్తకం మంచి మిత్రుడు లాంటిది, ఒక మంచి పుస్తకం జీవితాన్ని మారుస్తుంది' అని కందుకూరి వీరేశలింగం చెప్పిన మాటలు అక్షర సత్యాలు అన్నారు. గ్రంథాలయంలో చదువుకుని గొప్ప స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులూ, గ్రంథాలయ అధికారిణి కె.రమాదేవి, సిబ్బంది కుమార్ పాల్గొన్నారు.

ఇరువర్గాలపై కేసు నమోదు

ఎసిపి రవి కిరణ్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో వైసిపి, టిడిపి ఘర్షణలకు పాల్పడిన వారిపై 324 సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశామని నందిగామ ఎసిపి రవి కిరణ్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి నందిగామ గాంధీ సెంటర్‌లో ఎసిపి రవికిరణ్ మాట్లాడుతూ వైసీపీ, టిడిపి కార్యకర్తలు ఉదయం 10 గంటల సమయంలో ఒక గలాటా జరిగిందన్నారు. 12వ వార్డులో ఒక కన్స్ట్రక్షన్ బిల్డింగ్ వద్ద రెండు గ్రూపులు కొట్టుకోవడం, దాని మీద ఇరు వర్గాల హాస్పిటల్ ఇంటిమేషన్లు రావడం జరిగిందన్నారు. ఈ ఘర్షణపై సాంకేతికంగా ఆధారాలు సేకరిస్తున్నామని, సాక్ష్యాధారాలపై దర్యాప్తు జరుగుతుందని ఎసిపి రవికిరణ్ తెలిపారు. పట్టణ ప్రజలు భయాందోళనలకు గురికావొద్దని తెలిపారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా 112కు కాల్ చేయాలని ఎసిపి అన్నారు. రాజకీయ పార్టీలు ప్రచార సమయంలో అనుమతులు తీసుకొని ప్రచారాలు చేయాలని కోరారు. అనుమతులు తీసుకున్న తర్వాత భద్రత ఏర్పాట్లు కూడా పోలీసులు తీసుకుంటారని ఎసిపి అన్నారు. రాజకీయ పార్టీల వారు ఇరు వర్గాలు సంయమనం పాటించాలని ఎన్నికల సమయంలో ఎటువంటి గొడవలకు వెళ్లకూడదని సూచించారు.

మాట్లాడుతున్న ఎసిపి రవికిరణ్

55వ డివిజన్లో కేశినేని, ఆసిఫ్ ప్రచారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గ వైసిపి 55వ డివిజన్ కార్పొరేటర్ అర్షద్ ఆధ్వర్యంలో వైసిపి పశ్చిమ అభ్యర్థి అసిఫ్, విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని), మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎపిఐడిసి చైర్ పర్సన్ బండి పుణ్యశీల, వివిధ డివిజన్ల కార్పొరేటర్‌లు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశినేని నాని మాట్లాడుతూ పశ్చిమ బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి తన లాంటి రోబోను ఇంటి ఇంటికి ప్రచారంకి పంపుతాడేమో నని అనుమానం వ్యక్తం చేశారు. 12 ఏళ్ళు రాజ్యసభ్య సభ్యుడిగా, 3 ఏళ్ళు కేంద్రమంత్రిగా సుజనా చౌదరి వల్ల రాష్ట్రానికి, విజయవాడకు ఉపయోగపడే ఏ పని చేయలేదన్నారు. పశ్చిమ నియోజకవర్గం మీద కన్నేసి - లోకేష్, పవన్ కళ్యాణ్‌లను పట్టుకుని,ఆ సీట్ కొనుకొని - కేంద్ర మంత్రి స్థాయి నుండి ఈ స్థాయి దిగజార్చుకుంది సుజనా చౌదరే అన్నారు. రాష్ట్ర ప్రజల మీద జగన్‌కు అంకిత భావం ఉందని షేక్ అసిఫ్ తెలిపారు. 50 కుటుంబాలకి ఒక మనిషిని పెట్టి - పౌర సేవలను ఇంటి

ప్రచారంలో నాని, ఆసిఫ్, మేయర్, తదితరులు

వద్దకే అందచేస్తున్న సామజికవేత్త జగన్ అన్నారు. సచివాలయాలు, హెల్త్ క్లినిక్స్,రైతు భరోసా కేంద్రాలు 6 లక్షల ఉద్యోగాలు లాంటి సంఘ సంస్కరణలు ఎన్నో సీఎం జగన్ చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైసిపి ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

కాల్వను పరిశీలిస్తున్న దృశ్యం

'మురుగు కాల్వను బాగుచేయండి'

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని గొల్లపాలెం గట్టు కస్తూర్బా ఆశ్రమం వద్ద అవుట్ పాల్ మురుగు కాలువ దెబ్బతిని పాడైంది. దీన్ని పట్టించుకున్న నాధుడు లేడని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పాడైన మురుగు కాలువను బాగు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఆయన విఎంసి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

మహేష్‌కు సీటివ్వాలని సంతకాల సేకరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో జనసేన పార్టీ సీటును పోతిన వెంకట మహేష్‌కు కేటాయించాలని జనసేన కార్యకర్తలు మంగళవారం ప్రజలతో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమం మంగళవారం మధ్యాహ్నం 12.30 గంటలకు ఎఫ్ఎస్‌టి టీమ్ 5 విజయవాడ వెస్ట్ నియోజకవర్గం వారికి వచ్చిన సమాచారం మేరకు చిట్టినగర్ ఎర్రకట్ట రోడ్డులో గస్తీ తిరుగుతుండగా డోర్ నెంబర్ 6-1/14-1/1, కటికల వారి వీధి, ఫ్రైజర్ పేట వద్దకు వచ్చేసరికి పోతిన మహేష్, జనసేన పార్టీ అధినేత అయిన పవన్ కళ్యాణ్ బొమ్మలు కలిగిన ఒక ఫ్లెక్సీని రోడ్డుపక్కన ఓ ఇంటి కింద ఉంచి రోడ్డుపై వెళ్లే వారిని ఆపి పోతిన మహేష్‌కి, పవన్ కళ్యాణ్‌కు మద్దతు తెలిపేందుకు సంతకాలు స్వీకరిస్తున్నట్లు తెలుసుకుని ఎఫ్ఎస్‌టి టీమ్ 5 ఇన్‌ఛార్జి ఆర్ఒ వద్ద ఏ విధమైన పరిమిషన్ తీసుకున్నారా అని సంతకాలు సేకరిస్తున్న వారిని ప్రశ్నించారు. సదరు బ్యానర్ పట్టుకున్న ఇద్దరు వ్యక్తులు సరైన సమాధానం

చెప్పకపోవడంతో వారిని అదుపులోకి తీసుకొని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి ఫిర్యాదు చేశారు. సంబంధించిన ఫిర్యాదుపైన ఆ కార్యక్రమం నిర్వహించిన వన్‌టౌన్ మల్లికార్జున పేటకు చెందిన బైపు రామకృష్ణ, చిట్టినగర్ కె.ఎల్.రావునగర్‌కు చెందిన లండ ప్రశాంత్ ఇద్దరు వ్యక్తులపైన ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు టూ టౌన్ సిఐ గణేష్ తెలిపారు.

వైసిపి కన్వీనర్‌గా చిట్టిబాబు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : తుమ్మలపాలెం గ్రామ కన్వీనర్‌గా చింతల చిట్టి బాబును నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుమ్మల పాలెం గ్రామ కన్వీ నర్‌గా నియమించిన మైలవరం నియోజక వర్గ వైసిపి అధిష్టానికి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, మైలవరం నియోజకవర్గ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు ధన్యవాదాలు తెలిపారు.

వినతిపత్రం ఇస్తున్న సత్యబాబు

పెన్షన్, నీటి సమస్యపై కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి - విజయవాడ : నగర పరిధిలో సామాజిక సంక్షేమ పెన్షన్లు వెంటనే పంపిణీ చేయాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను కలిసి పెన్షన్ పంపిణీ చేయాలని, మంచినీటి ఎద్దడిని నివారించాలని వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ... విజయవాడ నగరంలో అర్హులైన పేద వృద్ధాప్య, వితంతు, వికలాంగ సామాజిక సంక్షేమ పెన్షన్లు ఎన్నికల కోడ్ ఆఫ్ కాంటాక్ట్ నిబంధన మేరకు ఈనెల ఒకటవ తేదీ పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ చేయకపోవడం వలన వారి జీవన విధానంపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. ప్రస్తుత వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి తీవ్రస్థాయిలో ఏర్పడి నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. కృష్ణానది వాటర్ నీటిమట్టం దిగువ స్థాయికి వెళ్లిపోవడం వలన నగరంలోని డాక్టర్ కే ఎల్ రావు హెడ్ వాటర్ వర్క్స్ నుండి నగరంలోని వివిధ డివిజన్లో ఉన్న రిజర్వాయర్లకు నిండక పోవడం వలన వాటర్ సప్లై సక్రమంగా సరఫరా జరగడం లేదన్నారు. పెన్షన్ల పంపిణీ, మంచినీటి సమస్యపై కమిషనర్ సానుకూలంగా స్పందించి వెంటనే తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు సత్యబాబు తెలిపారు.

'తోతాపురి'కి దక్కని ధర

గ్రేడింగ్‌తో ధర పతనం - ప్రకృతి వైపరీత్యాల బారిన మామిడి

ప్రజాశక్తి - విస్సన్నపేట : ప్రతి సంవత్సరం ముందుగా వచ్చే కాపు తోతాపురి మామిడి. దీనిని కలెక్టర్ మామిడికాయ అని అంటారు. ఎన్నో ఏళ్లుగా మామిడి పంటలో ముందుగా వచ్చి అధిక రేటు పొందే కాయల్లో ఒకటైన తాతాపురి మామిడి జనవరి ఫిబ్రవరి నెలలో అత్యధిక దిగుబడులతో అత్యధిక రేటుతో వస్తుంది. కానీ ఇప్పుడు మునుపెన్నడు లేని విధంగా మామిడిలో రారాజుగా ఎలిగే కలెక్టర్ కాయలకు రేటు పతనమైపోయింది. ఆర్థిక శాస్త్ర పరంగా చూస్తే సప్లై తగ్గినప్పుడు డిమాండ్ పెరుగుతుంది, డిమాండ్ పెరిగినప్పుడు ధర పెరుగుతుంది. కానీ దీనికి భిన్నంగా ఈ సంవత్సరం వాతావరణంలో కలిగిన పెను మార్పుల కారణం చేత, ప్రకృతి వైపరీత్యం చేత ఎనలేని తెగుళ్లతో అతి కష్టం మీద దిగుబడి తగ్గినప్పటికిని సరైన రేటు దక్కలేదని రైతులు వాపోతున్నారు.

ఈ విషయమై ఒక రైతును అడగ్గా ఎన్నడూ లేని విధంగా కలెక్టర్ మామిడికాయలను కూడా గ్రేడింగ్ చేసి రెండు రకాలుగా ధరలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అయితే ప్రారంభంలో గ్రేడింగ్ చేసి శుభ్రంగా ఉన్న కాయలకు కేజీ రూ.128 ల వరకు మార్కెట్ యాజమాన్యం ఇచ్చినప్పటికీ అది అతి కొద్ది కాలంలోనే రేటు దిగజారి పోయిందని చెబుతున్నారు.

అయితే పది రోజుల క్రితం ఏడుకొండలు అనే రైతు మామిడి మార్కెట్ యాజమాన్యాన్ని అడగగా కేజీ రూ.42 లు అని చెప్పి తీరా పంటను అక్కడికి తీసుకెళ్లే సరికి రూ.32 లు రాయడం చాలా బాధ కలిగిందని చెప్పుకొచ్చారు.

మామిడి కాయలు మార్కెట్లో అమ్మకానికి తెచ్చిన రైతు

మామిడి కాయలు గ్రేడ్ చేస్తున్న మహిళలు

ఇప్పుడైతే మార్చి ఏప్రిల్‌లో ఎన్నడూ లేని విధంగా రేటు పతనం అయిపోయిందని కేజీ రూ.17 లు లోపు మాత్రమే ఉందని పంటను దిగుమతి చేసేసరికి ఆ రేటు ఉంటుందన్న భరోసా ఉండదని రూ.1 లేదా 2 లు అటుఇటుగా నిర్ణయిస్తారని రైతులు చెబుతున్నారు. గ్రేడింగ్ చేసి మంచి కాయలకు మాత్రమే ఈ రేటు మంగు మచ్చ ఉన్న కాయలైతే దారుణంగా ఆరు రూపాయలు ఉంటుందంటున్నారు. ఇదివరకటి కాలంలో సంచులు కోసుకొచ్చిన కాయలకు గ్రేడింగ్ లేకుండా ఒక రేటు ఉండే తోతాపూరి కాయలకు గ్రేడింగ్లు నిర్వహించి రెండు రకాలుగా ధరలు విధించటం వింతగా ఉందని ఆయన అన్నారు. ఇది కేవలం బంగినపల్లి కాయలకు మాత్రమే ఈ ప్రక్రియ ఉంటుందని తోతాపూరికి ఈ ప్రక్రియ కొత్తగా నిర్వహిస్తున్నారని రైతులు వాపోతున్నారు.

రేపు కాల్వలకు నీరు విడుదల : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): తాగునీటి అవసరాల కోసం ఈనెల 4వ తేదీన ప్రకాశం బ్యారేజీ నుండి కాలువలకు నీరు విడుదల చేస్తున్నారని, జిల్లాలో తాగునీటి చెరువులను నింపుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్లో తమ చాంబర్లో ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్, రెవిన్యూ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో తాగునీటి సరఫరా, వేసవి వడగాల్పులు తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలన్నారు. ఈ నెల 4వ తేదీన ప్రకాశం బ్యారేజీ నుండి కాలువలకు నీరు విడుదల చేస్తారని, కాలువ శివారు ప్రాంతాలకు చేరేప్పటికీ రెండు రోజులు పడుతుందని, కాలువ శివారు గ్రామాల్లో తాగునీటి చెరువులు నింపుటకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఎగువ ప్రాంతాల్లో కాలువల నుండి నీటిని తాగునీటేతర అవసరాలకు, ఆక్వా చెరువులకు మళ్లించకుండా రెవిన్యూ, పోలీస్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ శాఖల సిబ్బందితో కాలువలపై పహారా బందాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కాలువలు వదిలిన మొదటి రోజు నుండే మోటార్లు, ఆయిల్ ఇంజిన్లు వినియోగించి, జిల్లాలో తాగునీటి చెరువులన్నీ నింపుటకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరా ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రత్యేక మొబైల్ యాప్ రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. దీనికి తాగునీటి చెరువులను మ్యాపింగ్ చేసి, జియో ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనిని సంబంధిత అధికారులు సిబ్బంది డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. దీని ద్వారా ఆయా గ్రామాల్లో ప్రస్తుతం తాగునీటి చెరువులో నీటి

మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

లభ్యత, తాగునీరు వదిలే సమయాలు సంబంధిత సమాచారం ఎప్పటికప్పుడు పర్యవేక్షించుటకు వీలవుతుందన్నారు. ఏదైనా గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడితే వెంటనే గుర్తించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ వేసవిలో ఏప్రిల్ మే మాసాల్లో ఎండ వేడిమి వడగాల్పులు అధికంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచనలను పాటించాలన్నారు. ఎండ తీవ్రత వాతావరణ వివరాల గురించి ప్రజలకు ముందుగా హెచ్చరికలు జారీ చేయాలని ఇందుకోసం గ్రామాల్లో మైక్ అనౌన్స్మెంట్ ల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేయాలన్నారు. ఉదయం పది గంటల్లోగా తన పనులు ముగించుకునేలా, ముఖ్యంగా వద్ధులు, చిన్నపిల్లలు, గర్భవతులు, బాలింతలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకుండా ఉండేలా వారిలో అవగాహన కల్పించాలన్నారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, సురక్షిత నీటిని వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ఎలాగు వేసవిలో పాఠశాలలకు ఒంటిపూటబడులు అమలు చేస్తున్నారు కాబట్టి, అనవసరంగా బయట తిరగకుండా విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకునేలా వారిలో అవగాహన కల్పించాలని అన్నారు. చెరువులు, నీటి కుంటలలో ఈత కోసం వెళ్లి ప్రమాదాలకు గురైన సంఘటనలు ఈ వేసవిలో జరగకుండా చూడాలన్నారు. ఉపాధి హామీ పనులను ఉదయం 10:30 గంటల్లోగా పూర్తిచేసేలా చూడాలని, పని ప్రదేశాల్లో కూలీలకు తగిన నీడ, తాగునీరు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. బిచ్చగాళ్లు, హోమ్ లెస్ వారిని గుర్తించి, వేసవి తాపానికి గురికాకుండా సురక్షిత ప్రదేశాల్లో ఉండేలా తాగునీరు అందించాలని, అందుబాటులో ఉండే ఓల్డ్ ఏజ్ హోమ్ లేదా నైట్ షెల్టర్స్ లో ఉంచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వేసవిలో అగ్ని ప్రమాదాలు జరక్కుండా ప్రజలు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అగ్నిమాపక అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేసవిలో జరిగే ఫంక్షన్స్ లో నీటి, ఆహార కాలుష్యం జరిగే అవకాశాలు ఉంటాయని, అలాంటి సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. బస్టాండ్లలో తాగునీరు అందుబాటులో ఉంచాలని, సాధ్యమైనంత వరకు ఉదయం సాయంత్రం మాత్రమే ప్రజలు ప్రయాణాలు చేసేలా వారికి సూచనలు జారీ చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె.చంద్రశేఖర రావు, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటరమణ, బందరు, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలు ఎం వాణి, పి పద్మావతి, డి రాజు, మున్సిపల్ కమిషనర్లు, వ్యవసాయ, ఉద్యాన, విద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రతిభ ఉంటేనే ఉన్నత అవకాశాలు

కెయు ఉపకులపతి ఆచార్య జ్ఞానమణి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్: కృష్ణా విశ్వవిద్యాలయం నుండి రెండు రోజుల్లో వంద మందికి పైగా విద్యార్థులు ప్రాంగణ ఎంపికలలో అర్హత సాధించి ఉద్యోగాలు పొందటం చాలా సంతోషంగా, గర్వంగా ఉందని ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి అన్నారు. మంగళవారం కృష్ణా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో హెటరో డ్రగ్స్ ఆధ్వర్యములో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భముగా ఉద్యోగాలకు ఎంపికైన వారి తో ఉపకులపతి ముఖాముఖి మాట్లాడారు. ప్రతిభ ఉన్న వారికే పెద్ద కంపెనీ లలో అవకాశాలు దక్కుతాయన్నారు. ఉద్యోగాలు పొందిన వారు భవిష్యత్‌లో చదువుకున్న విద్యా సంస్థను మరువరాదన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు మాట్లాడుతూ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కష్టపడే తత్వం అలవాటు చేసుకున్నవారు మరిన్ని అవకాశాలు పొందుతారని అన్నారు. రసాయన శాస్త్ర విభాగం, ఫార్మసీ కళాశాల విద్యార్థులు వంద మంది హాజరు కాగా 50 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాంబాబు, విభాగ అధిపతి ఆచార్య మారుతి, రసాయన శాస్త్ర విభాగ అధిపతి డా రామశేఖర్ రెడ్డి, హేటెరో డ్రగ్స్ క్వాలిటీ కంట్రోల్ విభాగం డిప్యూటీ మేనేజర్ శ్రీనివాసరావు, మనుఫ్యాక్చరింగ్ విభాగం అసిస్టెంట్ మేనేజర్ వసంత్‌రెడ్డి, సహాయ ఆచార్యులు డా హనుమంతరావు, డా అనిల్, డా రవి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-పెదపారుపూడి

వైసిపి ఆత్మీయ సమావేశం మండల కేంద్రమైన పెదపారుపూడిలో ఎంపీపీ గోగం సురేష్ అధ్యక్షతన సోమవారం రాత్రి జరిగింది. ఈ సమావేశానికి పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, ప్రస్తుత మచిలీపట్నం పార్లమెంట్ ఆ పార్టీ ఇన్చార్జి సింహాద్రి చంద్రశేఖర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న సింహాద్రి చంద్రశేఖర్‌ను సభాముఖంగా వైసీపీ శ్రేణులకు ఎమ్మెల్యే కైలే పరిచయం చేశారు.

మహిళకు టోకరా

ప్రజాశక్తి-గన్నవరం

పట్టపగలు మహిళకు మాయమాటలు చెప్పి డబ్బులు, ఫోను తీసుకుని పరారైన సంఘటన స్థానిక విద్యానగర్లో జరిగింది. మంగళవారం పోలీసు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. విద్యానగర్లోని రిటైర్డ్ టీచర్ శేషారత్నం ఇంటికి ఓ యువకుడు వచ్చాడు. మీకు పాలు పోసే వ్యక్తికి ఆరోగ్యం బాగోక హాస్పిటల్లో చేరాడని, అర్జెంటుగా పది వేల రూపాయలు తెమ్మని నన్ను పంపాడని చెప్పాడు. ఆసుపత్రిలో ఉన్నాడని జాలితో ఆమె డబ్బులు తేవడానికి ఇంట్లోకి వెళ్లారు. ఈ లోపుగా ఇంట్లో ఉన్న ఫోను తీసుకున్నాడు. తర్వాత ఆమె రూ.10 వేలు తీసుకువచ్చి అతనికి ఇచ్చింది. దొంగ వెళ్లిపోయాడు. ఆ తర్వాత ఆమె పాలు పోసే వ్యక్తికి ఫోన్ చేసింది. అతను అసలు విషయం చెప్పడంతో గగ్గోలు పెట్టింది. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

బుద్ధప్రసాద్‌కు సహకరించేది లేదు

ఘంటసాల జనసైనికుల ఆగ్రహం

ప్రజాశక్తి-ఘంటసాల: విశ్వసనీయత, విలువలు లేని బుద్ధప్రసాద్‌కు సహకరించేది లేదని ఘంటసాల మండల జనసైనికులు తెలియజేశారు. ఘంటసాలలో మంగళవారం రాత్రి జనసేన నేతలు మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి పొత్తులో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సీటును జనసేనకు కేటాయించగా టీడీపీలో ఉన్న మండలి బుద్ధ ప్రసాద్ జనసేనకు టిక్కెట్టు కేటాయిస్తే ఓడిపోతారని పలుదఫాలుగా సమావేశాలు ఏర్పాటు చేయడమే కాక ఆపార్టీలోని సర్పంచ్లు, ఎంపీటీసీలు, ఇతర సంఘాలందరితో నిరసనలు, రాజీనామాలు చేయించారన్నారు. పదవుల కోసం పార్టీలు మారను, కండువాలు మార్చను అంటూ ఊదరగొట్టిన బుద్ధ ప్రసాద్ నేడు పదవి కోసం విశ్వసనీయత, విలువలు మరచి జనసేన తీర్థం పుచ్చుకోవడం హాస్యాస్పదం అని ఆరోపించారు. సీనియర్ నాయకుడైన బుద్ధ ప్రసాద్ జనసేనలో చేరేసమయంలో కనీసం నియోజకవర్గంలోని జనసైనికులతో చర్చించకుండా పదవిమీద వ్యామోహంతో హడావిడిగా వెళ్లి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో కండువా కప్పించుకోవడం సిగ్గు చేటన్నారు. జనసేన ఓడిపోతుంది అంటూ ప్రచారం చేసిన బుద్ధ ప్రసాద్ నేడు జనసేన తరుపున ఎలా పోటీ చేస్తారని ప్రశ్నించారు. పదవి కోసం ఇంత దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్న బుద్ధ ప్రసాద్ రాకను ఘంటసాల మండలం జనసైనికులంతా వ్యతిరేకిస్తున్నామని, ఎలాంటి సహకారం అందించమని తెగేసి చెప్పారు. మేము పార్టీకి వ్యతిరేకం కాదని బుద్ధ ప్రసాద్ను మాత్రమే వ్యతిరేకిస్తున్నామని, ఇప్పటికైన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పునరాలోచన చేసి అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే సీటును జనసేనలో మొదటి నుంచి కష్టపడుతున్న వారికే కేటాయించాలని జనసైనికులు కోరారు. ఈ సమావేశంలో జన సేన ఘంటసాల మండల ఉపాధ్యక్షులు కొల్లిపల్లి కిరణ్, ఎంపీటీసీ కుమార్ రాజా, మండల పార్టీ కన్వీనర్లు యార్ల శ్రీకాంత్, కొండవీటి శ్రీనివాస్, పెంటేటి ప్రవీణ్, ఆకుల మధు పాల్గొన్నారు.

బుద్ధ ప్రసాద్‌కు ఘన స్వాగతం

ప్రజాశక్తి-అవనిగడ్డ: సోమవారం పిఠాపురంలో పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరి అవనిగడ్డకు విచ్చేసిన మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్‌కు టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళలు బుద్ధప్రసాద్‌కు హారతులు ఇచ్చి స్వాగతం పలకగా పార్టీ కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజీవ్ సెంటర్లోని తన తండ్రి మండలి వెంకటకృష్ణారావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, కర్ర సుధాకర్, మాచవరపు ఆదినారాయణ, మహిళా నాయకులు తలసిల స్వర్ణలత, బండే కనకదుర్గ పాల్గొన్నారు.

జనసైనికులకే సీటు కేటాయించాలని ర్యాలీ

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ నియోజకవర్గం అసెంబ్లీ సీటును జనసేన పార్టీకి చెందిన వారికే కేటాయించాలని ఆ పార్టీకి చెందిన నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కోడూరు రోడ్ లోని పెట్రోల్ బంకు వద్ద బచ్చు వెంకట్ నాథ్ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ తరపున అవనిగడ్డ సీటు ఆశించిన విక్కుర్తి శ్రీనివాసరావు స్వగహం వద్ద నుండి జనసేన పార్టీ నాయకులు ర్యాలీగా వెంకట్నాథ్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ విలేకరులతో మాట్లాడుతూ బయట పార్టీల నుండి ఈ రోజు జెండాలు మార్చి మెడలో కండువాలు కప్పుకున్నంత మాత్రాన జనసేన పార్టీ అయిపోరని తమ పార్టీని అనేక సందర్భాల్లో అవమానించి ఆరు శాతం ఓట్లు ఉన్న పార్టీలో తాను ఎట్లా చేరుతానంటూ ప్రగల్భాలు పలికిన నాయకులు ఈరోజు జనసేన ను ఆశ్రయించడం సిగ్గుచేటు అన్నారు. విలువలు నీతి నిజాయితీలు గాంధీ వాదం అంటూ పేరులు చెప్పుకొని బతికే వారు తమ వద్ద అసలు డబ్బులే లేవంటూ డబ్బు రాజకీయాలు తాను చేయలేనంటూ మాట్లాడిన వారు ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని సీటు కోసం పార్టీ మారారు చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పుడు పోటీ

సమావేశంలో మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులు

చేయడానికి 40 కోట్ల రూపాయలు డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలంటూ ప్రశ్నించారు. 10 ఏళ్ల నుండి రక్తాలు ధారబోసి పోలీసుల కేసులు భరించి పార్టీని నిర్మించుకుంటే కష్టపడ్డ వారికి కాకుండా మరెవరికో టికెట్ ఇస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, విక్కు ర్తి శ్రీనివాసరావు, బచ్చు వెంకట్ నాథ్, చెన్నగిరి సత్యనారాయణ, నూకల లక్ష్మయ్య, గుడివాక శేషుబాబు, మరే గంగయ్య పాల్గొన్నారు.

అవనిగడ్డలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డలోని బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వైసిపి అవనిగడ్డ నియోజకవర్గ అభ్యర్థి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు మంగళవారం ప్రచారం నిర్వహించారు ఆ ప్రాంతాలలోని షాపుల వద్దకు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలతో

ప్రతినెలా ఒకటో తారీఖున ఉదయం ఐదు గంటలకు ప్రతి గడపకు వచ్చి పెన్షన్ ఇచ్చే వారని మళ్లీ అలాంటి పాలనే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని గడపగడపకు ప్రభుత్వమే రావాలని అందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అత్యధిక సీట్లు ఇచ్చే విధంగా గెలిపించుకుంటామని ప్రజలు చెబుతున్నారని చెప్పారు. పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎఎంసి చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఆర్టీసీ మాజీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి కె.రాంప్రసాద్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నలకుర్తి రమేష్, గరికపాటి వెంకటకృష్ణారావు, చింతలపూడి బాలు తదితరులు పాల్గొన్నారు.

అద్దె బస్సు డ్రైవర్లకు కనీస వేతనాలు చెల్లించాలి

యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసీరామ్ డిమాండ్

ప్రజాశక్తి - తిరువూరు : రాష్ట్ర ప్రజా రవాణా శాఖలో పనిచేస్తున్న హయ్యర్ బస్ డ్రైవర్లకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని అద్దె(హయ్యర్) బస్సుల డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తులసిరామ్ డిమాండ్ చేశారు. తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హైర్ బస్సుల డ్రైవర్ల తిరువూరు డిపో విస్తృత సమావేశం ఎమ్‌డి.కరీముల్లా అధ్యక్షతన మంగళవారం జరిగిం ది. ఈసందర్భంగా తులసిరామ్ మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యానికి, ఓనర్లకు మధ్య జరిగి ఒప్పందం ప్రకారం వేతనాలు చెల్లించి కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు. టెండర్ ప్రకారం కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రస్తుతం ఇస్తున్న వేతనాలను డిపోలో నోటిఫికేషన్ పెట్టాలని డిమాండ్ చేశారు. 2012 నుంచి కనీస వేతనాల చట్ట సవరణ చేయకుండా ప్రభుత్వాలు కార్మికులను మోసం చేస్తున్నాయన్నారు. హైర్ బస్ డ్రైవర్లకు ఇఎస్ఐ, పీఫ్ అమలు చేయాలని టెండర్‌లో కోడ్ చేసినా యాజమాన్యాలు అమలు చేయటం లేదన్నారు. ఆర్టీసీ రెగ్యులర్ సర్వీసుల్లో ప్రతి 3 బస్‌లకు 7 గురు డ్రైవర్లు ఉండాలని నిబంధన ఉందని, హైర్ బస్‌ల్లో ఆ నిబంధన పాటించడం లేదన్నారు. డ్రైవర్లకు ఇచ్చే అతి తక్కువ వేతనాలు కూడా యాజమాన్యాలు సకాలంలో చెల్లించడం లేదని, చేబదులు, అప్పుల రూపంలో తొలుత డబ్బులు ఇచ్చి తరువాత నెలలు తరబడి జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న వారి పట్ల ఆర్టీసీ యాజమాన్యం కఠినంగా వ్యవహరించాలని తులసీరాం డిమాండ్ చేశారు. అనంతరం ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని తిరువూరు డిపోలోని ఎస్‌టిఓకు డ్రైవర్లు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు ఎస్‌వి భద్రం, యూనియన్ గౌరవాధ్యక్షులు బలగాని వెంకటేశ్వరావు, ఉపాధ్యక్షులు జి.మధుబాబు, సహాయ కార్యదర్శి రాము, శ్రీహరి, కోశాధికారి సంజు మణికంఠ, సుధాకర్, శివ, రాధాకష్ణ, సిఐటియు నాయకులు ఆకుల రవి పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వసూలులో రాష్ట్రస్థాయిలో వీఎంసికి ద్వితీయ స్థానం : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ : ఆస్తి పన్ను వసూలులో విజయవాడ నగరపాలక సంస్థ రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం సాధించినట్లు నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. సకాలంలో పన్ను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించిన నగర ప్రజలకు కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ నగరపాలకసంస్థ పరిధిలోని 2,15,446 అసెస్మెంట్లకు గత ఆర్థిక సంవత్సరం (మార్చి 31) చివరి నాటికి రూ.124.35 కోట్ల వసూళ్లతో రాష్ట్రంలో విజయవాడ నగరపాలక సంస్థ రెండవ స్థానం నిలిచిందన్నారు. ఆస్తి పన్నుపై వడ్డీ రాయితీనినగర ప్రజలు విరివిగా సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. పన్ను వసూళ్లలో రాష్ట్ర స్థాయిలో విశాఖపట్నం మొదటి స్థానంలో నిలవగా, విఎంసి రెండవ స్థానం సాధించిందన్నారు. రూ.157.26 కోట్ల ప్రైవేట్ డిమాండ్‌కు మార్చి 31 నాటికి రూ.124.35 కోట్లు వసూలు చేశారన్నారు. మార్చి 31వ తేదీ (ఆదివారం) ఒక్క రోజులోనే 3.49 కోట్లు పన్ను వసూళ్లు జరిగిందని అన్నారు. పన్ను వసూళ్లకు సహకరించిన నగర ప్రజలు, రెవెన్యూ అధికారులు, సచివాలయ కార్యదర్శులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కృష్ణాజిల్లా కలెక్టర్ రాజాబాబు బదిలీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కష్ణాజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రాజాబాబును బదిలీ చేస్తూ మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. విపక్షాల నుండి అందిన ఫిర్యాదుల మేరకు రాష్ట్రంలో ఆరుగురు ఐపిఎస్, ముగ్గురు ఐఎఎస్‌లను బదిలీ చేసింది. వీరిలో కలెక్టర్ రాజాబాబు ఉన్నారు. బదిలీ అయిన అధికారులు

అదేస్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగించి తక్షణం రిలీవ్ కావాలని, ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రాజాబాబు గత ఏడాది ఏప్రిల్ 15న కష్ణాజిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

విజయవంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయండి

రాష్ట్ర ప్రత్యేక సాధారణ పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా

ప్రజాశక్తి - విజయవాడ : సాధారణ ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, పోలీస్ కమిషనర్.. ఇతర ఉన్నతాధికారుల సమన్వయంతో చేపట్టిన ఏర్పాట్లు భేషుగ్గా ఉన్నాయని.. ఇదే పంథాను చివరి వరకు కొనసాగించి విజయవంతంగా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసేందుకు కషిచేయాలని రాష్ట్ర ప్రత్యేక సాధారణ పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా అన్నారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఈసీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి స్పెషల్ జనరల్ అబ్జర్వర్‌గా నియమించిన రామ్ మోహన్ మిశ్రా మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని ఎన్నికల ఇంటెగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూంను, ఎంసీఎంసీ, సోషల్ మీడియా విభాగాలను నిశితంగా పరిశీలించారు. కంట్రోల్ రూమ్‌లోని సీ-విజిల్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఐటీ, బ్యాంకింగ్, కమర్షియల్ ట్యాక్స్, ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎస్ఎంఎస్), కస్టమ్స్ తదితర విభాగాల కార్యకలాపాలను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యలను జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటాలు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా స్పెషల్ జనరల్ అబ్జర్వర్‌కు వివరించారు.

పేరు మార్పు

కృష్ణాజిల్లా ఉయ్యూరు మండలం పరిధిలోని ఉయ్యూరు నగర మున్సిపాలిటీకి చెందిన నేను అనగా సమ్మెట గీత లక్ష్మి భర్త (తిరుమలశెట్టి రవీంద్రనాథ్) ఇప్పటివరకు సమ్మెట గీత లక్ష్మి గా పిలువబడుచున్నాను. వివాహ అనంతరము ఆధార్ ను బట్టి తిరుమలశెట్టి గీత లక్ష్మి భర్త తిరుమలశెట్టి రవీంద్రనాథ్ గా మారినది. ఇకపై తిరుమలశెట్టి గీత లక్ష్మీగా పిలవాలని కోరుచున్నాను.

తిరుమలశెట్టి గీత లక్ష్మీ భర్త తిరుమలశెట్టి రవీంద్రనాథ్ ఉయ్యూరు మండలం, ఉయ్యూరు నగర పంచాయతీ

కాంగ్రెస్ అభ్యర్థులు వీరే

(మొదటి పేజీ తరువాయి)

నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్‌లో ఉన్న వడ్డాది గోవిందయ్య (రాజేష్)

గుడివాడ : కాంగ్రెస్ గుడివాడ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వడ్డాది గోవిందయ్య (రాజేష్) గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. ఆయన క్రియాశీలకంగా పలు బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారు. పట్టణ ప్రజలకు సుపరిచితుడైన రాజేష్ వడ్డాది ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా 20 ఏళ్లుగా విస్తతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న కిరణ్

మైలవరం : మైలవరం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి బొర్రా కిరణ్ ప్రస్తుతం ఆ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులుగా ఉన్నారు. ఆయన కార్యకర్త స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. ఆయన తండ్రి బొర్రా వెంకటేశ్వరరావు... కీర్తిశేషులు, మాజీ మంత్రి చనుమోలు వెంకట్రావుతోపాటు కోమటి భాస్కరరావు, కాకాని వెంకటరత్నం వంటి కాంగ్రెస్ ఉద్దండులకు శిష్యుడిగా ఉన్నారు. వెంకటేశ్వరరావు 2001 నుండి 2006 వరకు జడ్‌పిటిసిగా ఉన్నారు. తండ్రి వారసత్వాన్ని బొర్రా కిరణ్ అందిపుచ్చుకున్నారు. కిరణ్ గతంలో ఉమ్మడి కష్ణాజిల్లా అధ్యక్షునిగానూ వ్యవహరించారు.

న్యాయవాదిగా ఉన్న మంద వజ్రయ్య

నందిగామ : కాంగ్రెస్ నందిగామ నియోజకవర్గ అభ్యర్థిగా ఎంపికైన మంద వజ్రయ్య ప్రముఖ న్యాయవాది ఉన్నారు. ఆయన ఎప్పటినుంచో కాంగ్రెస్‌లో ఉన్నారు. కళాశాల స్థాయి నుండి కాంగ్రెస్ విద్యార్థి సంఘంలో పనిచేశారు.

ప్రత్యేక హోదా కోస పారాటం : సొంఠి నాగరాజు

పెడన : కాంగ్రెస్ పెడన నియోజకవర్గ అభ్యర్థి సొంఠి నాగరాజు కాంగ్రెస్ పార్టీ కోసం పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం పోరాడతామన్నారు.

సుదీర్ఘకాలంగా కాంగ్రెస్‌లో వెలిసెల సుబ్రహ్మణ్యం

కంకిపాడు : కాంగ్రెస్ పెనమలూరు నియోజకవర్గ అభ్యర్థి వెలిసెల సుబ్రహ్మణ్యం 2009 నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. 2010 నుంచి 2012 వరకు యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ కమిషన్‌లో రిటర్నింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించారు. 2012లో యువజన కాంగ్రెస్ మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2017 నుంచి 2019 వరకు మచిలీపట్నం పార్లమెంట్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న ఆయన 2019 నుంచి 2020వరకు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ప్రస్తుతం వైఎస్ఆర్ తాడిగడప పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, కష్ణాజిల్లా కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్‌గా ఉన్నారు.

మాజీ మంత్రి కోనేరు కుమార్తె తాంతియా కుమారి

తిరువూరు : కాంగ్రెస్ తిరువూరు నియోజకవర్గ అసెంబ్లీ లాం తాంతియ కుమారి...మాజీ మంత్రి కోనేరు రంగారావు కుమార్తె. ఆయన కాంగ్రెస్ పార్టీ నుండి తిరువూరు ఎమ్మెల్యేగా 1989,1994, 2004ల్లో గెలుపొందారు. 2004 నుండి 2009 వరకు ఉపముఖ్యమంత్రిగా, మున్సిపల్ శాఖ మంత్రిగా కొనసాగారు. తాంతియా కుమారి గతంలో జడ్‌పిటిసి కూడా గెలుపొందారు.

లీగల్ ప్రకటన

మహారాజశ్రీ రెండవ అదనపు జిల్లాజడ్జి గారి కోర్టు, విజయవాడ.

ఐ.ఎ. నెం. 409/2024
ఇన్ ఐ.ఏ. నెం. 1144/2019
ఇన్ ఒరిజినల్ దావా నెం. 123/2017

మధ్య :
మురహరశెట్టి మురళీమోహన్,
కంసాలిపేట, విజయవాడ ..... పిటీషనర్ / వాది

మరియు

1. నల్లమోలు రాజశేఖర్ (మరణించినారు)
2. నల్లమోలు నవరత్నం, W/o లేటు రాజశేఖర్, హిందువు, వయస్సు 53 సం॥లు, డోర్ నెం. 41-20/8-1, వల్లూరువారి వీధి, కృష్ణలంక, విజయవాడ-13.
3. నల్లమోలు రోజాదుర్గ, D/o లేటు రాజశేఖర్, హిందువు, వయస్సు 31 సం॥లు.
4. నల్లమోలు భవాని, D/o లేటు రాజశేఖర్, హిందువు, వయస్సు 27 సం॥లు

(3 మరియు 4 వారలు చిరునామా 2 వారి కాలములో చూపబడినది)

.... రెస్పాండెంట్లు / ప్రతివాదులు

సదరు పై తెలిపిన కోర్టు నందు ఇందులోని ప్రతివాదులపై పై తెలిపిన వాది ఫైనల్ డిక్రీ నిమిత్తం ఐ.ఎ. నెం. 1144/2019గా పిటీషన్ పై తెలిపిన దావాలో దాఖలు చేయగా సదరు కోర్టువారు ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసి ఉన్నప్పటికీ సదరు నోటీసులను అందుకొనక కాలయాపన చేయుచున్నంత లో, సదరు కోర్టువారు ఐ.ఎ. నెం. 409/2024గా గల పిటీషన్ నందు ది. 27-3-2024వ తేదీన పత్రికా ముఖంగా వారలకు నోటీసును ప్రచురించ వలసినదిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు వ్యాజ్యమును కోర్టువారు ది. 10-5-2024నకు వాయిదా వేసి యున్నారు. సదరు తేదీన ఇందులోని ప్రతివాదులు తాముగాని, తమ వకీలు ద్వారా గానీ పై తెలిపిన వాయిదా తేదీన, తమ తమ వాదనలను వినిపించు కోవలసివున్నది. అట్లు కాని యెడల వారల పరోక్షమున కోర్టువారు తదుపరి చర్యలకు ఏకపక్షంగా నడుపగలరని, ఇందుమూలంగా తెలియజేయటమైనది.

కె.తాడేపల్లి,
విజయవాడ రూరల్ మండలం,
ఎన్‌టిఆర్ జిల్లా,
సెల్ : 9441014403.

ఇట్లు
కొమ్మినేని భావనారాయణ,
వాది తరపు న్యాయవాది

నోటీసు

మహారాజశ్రీ కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం.965/2023
ఓ.ఎస్.నెం.325/2023

పిడతల ప్రసాద్ ..... పిటిషనరు/ వాది

వర్సెస్

తమ్మళ్ళ సుధాకర్ వగైరాలు

...రెస్పాండెంట్స్ /ప్రతివాదులు

టు

1వ రెస్పాండెంట్ : తమ్మళ్ళ సుధాకర్ తండ్రి లేట్ అంకయ్య, హిందువు, వయస్సు, 50 సంవత్సరాలు, కూలి, సాకిన్:

2వ రెస్పాండెంట్: తమ్మళ్ళ మధు తండ్రి లేట్ అంకయ్య, హిందువు, వయస్సు, 47 సంవత్సరాలు, కూలి, సాకిన్:

3వ రెస్పాండెంట్: తమ్మళ్ళ రాజు తండ్రి లేట్ అంకయ్య, హిందువు, వయస్సు, 45 సంవత్సరాలు, కూలి, సాకిన్:

4వ రెస్పాండెంట్: తమ్మళ్ళ సుమ భర్త సుబ్రమణ్యం, హిందువు, వయస్సు, 43 సంవత్సరాలు, కూలి, గృహిణి:

5వ రెస్పాండెంట్: తమ్మళ్ళ జయ భర్త శ్రీనివాసులు, హిందువు, వయస్సు, 40 సంవత్సరాలు, కూలి, గృహిణి:

పైన తెలిపిన వారు అందరు 1 టు 5 వారి గల నివాసము : డోర్ నెం.11/4, అజిత్ సింగ్ నగర్ కాలని, ప్రకాష్ నగర్ ఏరియా, విజయవాడ, కృష్ణా జిల్లా.

పై నెంబరు పిటిషను పరిహారములు పొంద గోరి వాది మీపైన దావాదాఖాలు చేసియున్నారు. గనుక మీకు ఆక్షేపణలున్నచో తేది :30-04-2024న పగలు 10.30 గంటలకు మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై తెల్పుకోనేది. లేనిచో మిమ్ములను ఎక్స్ పార్టీగా తీర్మానించబడునని తెలుసుకొనగలరు.

// By Order of the Court //

వాయిదా తేది:30-04-2024

కనిగిరి
తేది:02-04-2024

బుల్లా ప్రపుల్లా కుమార్
వాది తరపు అడ్వకేట్
కనిగిరి, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.9966591016

In the Court of the 2nd Addl. Junior Civil Judge Cum 2nd Addl. Judicial Magistrate of 1st Class, Tadepalligudem

I.A. No. 206/2024 in
F.D.I.A. No. 1/2023 in
O.S. No. 439/2019

Between:
Konda Ramachandra Rao
...Petitioner/ Plaintiff
AND
Konda Veerayamma and 6 others
...Respondents/ Defendants

R-5: AGULLA Dharmavathi, W/o. Srinivasa Rao, F.M, 45, House wife, Dr.No. 2-22-1/A, Near RTC Bus Stand, Gannavaram (V), Gannavaram (M), Krishna District, Gannavaram JCJ.

R-6: SARNAALA Jhansi Lakshmi, W/o. Rajsekhar, F.M, 36, House wife, Dr.No. 2-22-1, Near RTC Bus Stand, Gannavaram (V), Gannavaram (M), Krishna District, Gannavaram JCJ.

పైన తెలుపబడిన ఫైనల్ డిక్రీ గ్రంథములో 5వ రెస్పాండెంట్ మరియు 6వ రెస్పాండెంట్ లకు శ్రీ కోర్టు వారు మిమ్ములను పైన పేర్కొన్న కోర్టుకి హాజరు కమ్మని అనేక పర్యాయములు కోర్టు ద్వారా పై నెంబరులో నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్య పూర్వకముగా శ్రీ కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకొనుటలేదు. అందుచేత శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారము ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది మీరు **ది. 16-04-2024వ సం॥ తేదీన ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, లాయరు గారి ద్వారా గాని పైన పేర్కొన్న కోర్టుకి హాజరై మీ అభ్యంతరాలను తెలియపరచుకొనవలెను. లేనియెడల ఎక్స్‌పార్టీ చేసి మీ పరోక్షమున తీర్మానించడమగును.

వాయిదా: 16-04-2024

ANDUGULA SUBHAKARA RAO
Advocate, Tadepalligudem

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT GUDIVADA
EA no. 08/2024 in EP No. 15/2016
in
OS No. 994/2014
(On The File of Prl Senior Civil Judge L.B. Nagar, Rangareddy, Hyderabad Court Suit)

Between:
Atkuri Yashwanth Reddy ...DHR
And
Sanaka Bhanu ...JDR
To:
Respondent /JDR Address:
Sanaka Bhanu,
W/o. Late Venkata Sita Ramanjaneyulu,
R/o. D.No. 56-4-23/A, High School Road,
Patamata, Vijayawada, Vijayawada Urban.

పై నెంబరు EP నందు, Petitioner/DHR దాఖలు చేసుకున్న EA 8/2024 లో Property delivery నిమిత్తం U/S Order 21, Rule 95 IPC నెంబరు Petition దాఖలు చేయగా సదరు petition నందు Respondent/JDR కు Notice నిమిత్తం ది.16/04/2024వ తేదిన పై కోర్టు వారి యెదుట వాయిదా కలదు. కావున సదరు వాయిదా తేదిన ఉదయం 10-30 ని॥ పై కోర్టు వారి యెదుట Respondent /JDR స్వయంగా గాని లేక అడ్వకేటు గారి ద్వారా గాని హాజరు కావలెను. లేని యెడల పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 16/04/2024.

By court order

గుడివాడ,
తేది. 02.04.2024.

ఇట్లు
Bathu Satyanarayana
Y. Ankineedu Prasad
DHR తరుపున న్యాయవాదులు
Gudivada, Cell No. 9985344499

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT GUDIVADA
E.P.NO. 43/2023. IN O.S.NO. 338 /2022.

Between:
Vakkalagadda Venkata Ramana
:::D.H.R/Plaintiff.
And
Dokala Kotaiah, S/o Krishna Anjaneyulu, Hindu, Aged about 53 years, Business, R/o Flat No.401, Sri Balaji Apartments, 10th ward, 2nd Lane, Rajendra Nagar, Gudivada, Krishna District.
::: JDR/Defendant.

పై నెంబరు E.P లో J.D.R/Defendantకి శ్రీ కోర్టు వారు ప్రత్యేమ్నయ ఉత్తర్వులు (Substituted Service) ఇచ్చినందున పై నెంబరు E.Pలో ఏదైన అక్షేపములు యున్నయెడల ది.26-04-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా హాజరై అక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షములో తీర్మానించబడును.

Adjournment Date
26-04-2024

Kambhampati Ravi,
Advocate, Gudivada.
Cell No.9885074158

సమస్యలు పట్టని వారికి గుణపాఠం చెప్పండి : సిపిఎం

చనుపల్లివారిగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం: రానున్న ఎన్నికల్లో నీతివంతమైన రాజకీయాల కోసం సిపిఎంకు ఓటు వేయాలని కోరుతూ మంగళవారం గన్నవరం మండలం చనుపల్లివారిగూడెంలో నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు, తదితరులు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. గన్నవరం నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పేదలు, కార్మికులు, రైతుల పక్షాన నిలబడి సమరశీల పోరాటాలు చేస్తున్న సిపిఎంకు అండగా నిలవాలని కోరారు. నిజాయితీపరులకు అవకాశం కల్పిస్తే నీతివంతమైన వ్యవస్థను స్థాపిస్తారని ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.రఘు మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక వ్యవస్థతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలన్నీ దెబ్బతింటున్నాయని అన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన రైతుల బతుకులు చితికి పోతున్నాయన్నారు. బిజెపికి మద్దతుగా ఉన్న టిడిపి కూటమి, వైసిపిలకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బతికి బట్టకట్టాలంటే రాజకీయాల్లో నీతివంతమైన పార్టీలకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.తాతబ్బాయి, సిహెచ్ రవి, కైలే ఏసుదాసు, బుద్ధాల సత్యం, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లు నిబంధనలు పాటించాలి : సిఐ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వాసా పెద్దిరాజు సిబ్బందితో కలిసి గన్నవరం బస్టాండ్ సెంటర్లో ఆటో డ్రైవర్లతో రహదారి ప్రమాదాల నివారణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ గతంలో చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లాలంటే ప్రయాణ సాధనాలు రిక్షాలు కాలినడకన వెళ్లే వాళ్లని ఆధునిక కాలంలో ఆటో రిక్షాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత త్వరితగతిన ప్రజలు వారి యొక్క గమ్యస్థానాలకు చేరాలంటే ప్రతి దగ్గర కూడా ఆటో రిక్షాలను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను అనుమతించరాదని, ఆటోలను రోడ్డుపై అడ్డంగా ఉండకుండా నిర్మిత ప్రదేశాలలోనే ఆటోలను నిలుపుకోవాలని సూచించారు. ఆటో డ్రైవర్లు ఆటోలు నడిపే సమయంలో ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ ఉండాలి అని, ప్రమాద రహితముగా ఆటోలో ప్రయాణించే ప్రయాణికులను సురక్షితముగా గమ్యస్థానాలకు చేర్చాలని పేర్కొన్నారు. గన్నవరం పరిసర ప్రాంతాలలో నేషనల్ హైవే 16 ఉండుటవలన ఆటో డ్రైవర్లు అతి జాగ్రత్తతో ఆటోలను నడపాలని వివరించారు. ఆటో డ్రైవర్ లు రహదారి నియమ నిబంధనలు పాటిస్తూ ఉండాలని అపసవ్య(రాంగ్ రూటులో) దిశగా ఆటోలను నడపరాదని, ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని, లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు.

ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేయాలి : టిడిపి

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): వృద్ధులు, వికలాంగులు, ఇతర పెన్షన్ దారులకు ఇంటి వద్దే వెంటనే పెన్షన్లు అందించేలా చర్యలు తీసుకోవాలని పలువురు టిడిపి నాయకులు మంగళవారం జిల్లా కలెక్టర్ రాజాబాబును కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు, నాయకులు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముంగిట వాలంటీర్లు పెన్షన్ పంపిణీ విషయాన్నీ రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. ఎన్నికల కోడ్ అమలలోకి వచ్చిన తర్వాత వైసీపీ కార్యకర్తలైన వాలంటీర్లకు బదులుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలనీ తెలుగుదేశం పార్టీ కోరితే ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కావాలని కక్షపూరితంగా వ్యవహరిస్తూ పెన్షన్లు సచివాలయంలో కొచ్చి తీసుకోవాలని దుర్మార్గమైన ఆదేశాలు ఇచ్చిందన్నారు.వద్ధులు, వికలాంగులు, ఇతర పెన్షన్ దారులకు ఇంటి వద్దే పెన్షన్లు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శుల సేవలను వినియోగించుకుని లబ్దిదారులకు ఇళ్ల వద్దనే యుద్ద ప్రాతిపదికన ఫించన్లు అందించాల చర్యలు తీసుకోవాలని కోరారు.రేపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రూ 4 వేలు పెన్షన్ అమలు చేస్తూ ఇంటి వద్దకే వచ్చి ఇచ్చే ఏర్పాటు చేస్తామని నారా చంద్రబాబునాయుడు ఇప్పటికే హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇలియాస్ పాషా కార్యదర్శి పిప్పళ్ళ కాంతారావు, మండల పార్టీ అధ్యక్షుడు కుంచే దుర్గాప్రసాద్ , మాజీ జెడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్, రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ అక్కుమతి రాజా, ఫ్లోర్ లీడర్ సమత కీర్తి, కార్పొరేటర్ దేవరపల్లి అనిత, దింటకుర్తి సుధాకర్, గోపు నరేష్ పాల్గొన్నారు.

బిసిల సంక్షేమమే లక్ష్యం : రాము

ప్రజాశక్తి-గుడివాడ: బిసి సోదరుల దెబ్బకు రానున్న ఎన్నికలలో జగన్‌రెడ్డి, అబద్దాల నాని ఇంటికి వెళ్ళడం ఖాయమని గుడివాడ నియోజక వర్గ ఇంఛార్జి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ జీవి పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్లో నాయి బ్రాహ్మణ సంఘ ఆత్మీయ సమావేశం మంగళవారం జరిగింది. సమావేశంలో వెనిగండ్ల రాము మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు దష్ట్యా నాయి బ్రాహ్మణ సోదరులందరూ చంద్రబాబుకు మద్దతుగా నిలిచి టిడిపిని గెలిపించాలన్నారు. నాయీ బ్రాహ్మణులతో పాటు బీసీ వర్గాల సంక్షేమమే టీడీపీ ధ్యేయమని, నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి టిడిపి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేసిందన్నారు. నేడు వైసిపి ప్రభుత్వం బీసీలో ఉన్నతికి ఉన్న పథకాలతో పాటు చేతివత్తిదారుల ప్రోత్సాహకానికి అమలవుతున్న పథకాలన్నీ రద్దు చేసిందన్నారు. నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉందని, ఆస్కార్ స్థాయిని మించి రాష్ట్రంలో అత్యంత సహజంగా అబద్ధాలు చెప్పే వ్యక్తుల్లో జగన్ రెడ్డి, గుడివాడ ఎమ్మెల్యే ఉన్నారన్నారు. అనంతరం పలువురు సంఘీయులకు దేశం పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ , మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి నాయి బ్రాహ్మణ సంఘ రాష్ట్ర పార్టీ ప్రధాన ప్రతినిధి బాల గురుస్వామి ,పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు గుండిమడ రాఘవేంద్రరావు ,వికతి పోతురాజు, దుర్గారావు, గుడివాడ రత్నరావు, దొండపాటి నాగరాజు, చుండి మహేష్ ,చిత్తా బత్తుల సాంబశివరావు, భాను మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

డప్పు కళాకారులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని జానపద డప్పు కళాకారులకు హై5 యూత్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలు కొల్లిపర అనసూయ పార్థసారథి కుమారుడైన డాక్టర్ కొల్లిపర సత్య వెంకట రాజేష్ జ్ఞాపకార్థం డాక్టర్ సత్యనారాయణచే రూ.10 వేలు విలువ చేసే టీ షర్టులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు తిరివిది వేణుగోపాలరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పార్థసారథి భార్య అనసూయలను వాసవి జాగతి ఇంటర్నేషనల్‌లో సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో హై5 యూత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోట్రు నాగబాబు, కార్యదర్శి కళివరపు రంగారావు, వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సభ్యులు గాదే మోహన్‌బాబు, బచ్చు మురళి, శ్రీనివాసరావు, గుడ్లవల్లేరు మండల ఆటో వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ గోట్రు కోటేశ్వరరావు, జానపద డప్పు కళాకారుల బృందం ప్రెసిడెంట్ ప్రభాకరరావు పాల్గొన్నారు.

ప్రత్యేక పరిశీలకులు నీనాకు స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం: రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి నీనా నిగం మంగళవారం గన్నవరం విమానాశ్రయం చేరుకున్నారు. ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ గీతాంజలి శర్మ , ఎస్పీ నయీం అస్మి పాల్గొన్నారు.

జ్ఞానేశ్వరికి మహిళల ఘన స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ సతీమణి జ్ఞానేశ్వరి కి రామవరప్పాడు గ్రామంలో మహిళల ఘన స్వాగతం పలికారు. మంగళవారం సాయంత్రం రామవరప్పాడు గ్రామంలో జ్ఞానేశ్వరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ టిడిపి ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారం టిడిపి ప్రభుత్వం వల్లె సాధ్యమన్నారు. రాష్ట్రంలో మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడింది టిడిపి ప్రభుత్వమేనని, టిడిపి అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు సరైన గౌరవం దక్కిందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్ల ఆనంద్, నాభిగాని కొండ, అద్దేపల్లి సాంబు, అరుణ పాల్గొన్నారు.

కొమ్మారెడ్డి స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే

బంటుమిల్లి: స్థానిక కొమ్మారెడ్డి హైస్కూల్లో మంగళవారం ఒకటో తరగతిలోకి అడుగు పెడుతున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల విద్యాశాఖాధికారి ఎ.వెంకటేశ్వరరావు, స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ స్కూల్ సెక్రెటరీ, కరెస్పాండెంట్ శోభ పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్టార్ సర్టిఫికెట్స్, మెమెంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇంచార్జ్ పి.వెంకట లక్ష్మి, పాఠశాల హెచ్ఎం ఎన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు : సిఐటియు

ప్రజాశక్తి-ఉంగుటూరు: ఐక్య ఉద్యమాల ద్వారా హక్కుల సాధన సాధ్యమవుతుందని సిఐటియు మండల కార్యదర్శి కడవకొల్లు రామరాజు అన్నారు. మంగళవారం ఆత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న రామరాజు మాట్లాడుతూ స్వచ్ఛంద ఆరోగ్య సేవా కార్యకర్తలుగా నియమించి పలు రకాలుగా పని భారాన్ని మోపిన ప్రభుత్వంపై సిఐటియు నాయకత్వంలో అనేక ఉద్యమాలు చేసిన అనంతరం వేతనం నిర్ణయించి అమలు చేయడం జరిగిందన్నారు.

మాట్లాడుతున్న రామరాజు

ఆశా కార్యకర్తల చదువుకు సంబంధం లేకుండా అనేక రకాల యాప్‌లలో పని చేయించడం జరుగుతుందని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలుగా ఎస్ సరళ, ప్రమీల రాణి, కోశాధికారిగా సునీత, గౌరవ అధ్యక్షులుగా కె రామరాజు, కమిటీ సభ్యులుగా సలోమి, దుర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పెన్షన్లు పంపిణీ చేయకుంటే ఉద్యమం

పాదయాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : తక్షణమే పెన్షన్లు పంపిణీ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఆందోళన చేపడుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు హెచ్చరించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 33వ డివిజన్ సత్యనారాయణపురం ప్రాంతంలో మార్పు కోసం సిపిఎం పాదయాత్ర మంగళవారం జరిగింది. స్థానిక ప్రజలను కలుసుకొని ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, పేదలను కలుసుకొని పెన్షన్ పంపిణీలో ఇబ్బందులను తెలుసుకున్నారు. ఇదే సందర్భంగా పెన్షన్‌దారుల ఆవేదనలో పాలుపంచుకున్నారు. వారితో కలిపి నిరసన తెలిపారు. కార్యక్రమాన్నుద్దేశించి బాబూరావు మాట్లాడుతూ సంక్షేమం,పెన్షన్లు ప్రభుత్వాల బాధ్యత అని, పాలకుల బిక్ష, వారి దయ దక్షిణ్యం కాదని పేర్కొన్నారు. సుదీర్ఘమైన ఉద్యమాల ద్వారా సంక్షేమం నిలబడిందని, ఆ సంక్షేమానికి తూట్లు పొడవటానికి పాలకులు ప్రయత్నిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం ద్వారా పేదలకు నష్టం కలిగిస్తున్నారని అన్నారు. ప్రత్యామ్నాయ పద్ధతిలో ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేసేలా ఎన్నికల కమిషన్ ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని కోరారు. రాష్ట్రంలోని టిడిపి, వైసిపిలు పెన్షన్ దారుల జీవితాలతో ఆటలాడుకోవద్దని హితవు పలికారు. వ్యవస్థల దుర్వినియోగాన్ని ఆపాలని, పెన్షన్ దారుల ప్రయోజనాలను కాపాడాలని కోరారు. రాజకీయ ప్రయోజనాల కోసం తమ అనుంగు శిష్యులైన కాంట్రాక్టర్లకు అడ్డదారుల్లో బిల్లులు మంజూరు చేసిన వైసిపి, పెన్షన్ దారులకు మాత్రం పెన్షన్లు ఇవ్వకుండా కాలయాపన చేయటం దుర్మార్గమని అన్నారు. తక్షణమే పెన్షన్లు పంపిణీ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాజ్యాంగ వ్యవస్థల దుర్వినియోగాన్ని ఎదుర్కోగలిగిన నిబద్ధత వామపక్షాలకు, సిపిఎంకు మాత్రమే ఉందన్నారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ రాజ్యాంగ వ్యవస్థను పరిరక్షించాలంటే బిజెపి కూటమి, వైసిపి గద్దె దిగాలని, దేశవ్యాప్తంగా ఇండియా వేదిక పార్టీలను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పెన్షన్ల పంపిణీలో ప్రతిష్టంభనకు వైసిపి ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వాలంటీర్ల వ్యవస్థను రాజకీయ సాధనంగా వాడుకున్న పాపం వైసిపిదేనని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ద్వారా ఇంటింటికీ పెన్షన్లు పంపిణీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పెన్షన్ల పంపిణీ కాలయాపన చేసి, రాజకీయ లబ్ధి పొందాలని వైసిపి ఆలోచించడం దుర్మార్గమన్నారు. వాలంటీర్ వ్యవస్థను తమ సొంత పార్టీ వ్యవస్థలా వైసిపి భావిస్తోందని, వాలంటీర్లను శత్రువులాగా టిడిపి పరిగణిస్తోందన్నారు. ఈ రెండు పార్టీల వైఖరి సక్రమంగా లేదన్నారు. కేంద్రంలోని బిజెపి సిబిఐ, ఈడి, ఇన్కమ్ టాక్స్ తదితర ప్రభుత్వ వ్యవస్థలను ప్రతిపక్షాలను అణిచివేయటానికి వినియోగిస్తోందన్నారు. ఎన్నికల కమిషన్ న్యాయవ్యవస్థను కూడా గుప్పెట్లో పెట్టుకోవటానికి కుట్రలు పన్నుతోందన్నారు. ఈ పర్యటనలో సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణరావు, నాయకులు ఎ.మాల్యాద్రి, ఎన్.శ్రీనివాస్, మురళి, చారి, సాగర్, ప్రవీణ్, సుప్రజ, వెంకటేశ్వరరావు, కె.సరోజ, ఎస్.కె.ఆశ, నాగరాజు, రాజాలు తదితరులు పాల్గొన్నారు.

మహిళతో మాట్లాడుతున్న బాబూరావు

ప్రతిభ చూపిన విద్యార్థులు

స్పెల్ బిలో నారాయణ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - మైలవరం : స్పెల్‌బి పోటీల్లో మైలవరం నారాయణ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ రత్నకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల విజయవాడలో నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్పెల్బీ పోటీలు జరిగాయి. అన్నారు. ఈ పోటీల్లో ఎ.జస్వంత్, టి.శృతి, బి.గౌతమ్, జి.ఖ్యాతి, కె.సాయి, హర్షిత, జెసిక ద్వితీయ, తతీయ స్థానాలు పొందారన్నారు. వీరిని పాఠశాల ఎజిఎం హరీష్, ఆర్ఐ గురు ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ మనీషా విద్యార్థులు సిబ్బంది అభినందించారు.

వాలంటీర్ ఉద్యోగానికి రాజీనామా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని తొర్రగుంట పాలెం 8వ వార్డు సచివా లయం వాలంటీర్‌గా వర్క్ చేస్తున్న పగిడాకుల దుర్గా భవానీ మంగళవారం పట్టణ మున్సిపల్ కమిషనర్ సిహెచ్. నాగమల్లేశ్వర రావు, జగ్గయ్యపేట మండల అభివృద్ధి అధికారి రమేష్ వాలంటీర్ ఉద్యోగానికి రాజీనామా లేఖ సమర్పించారు. ఇదే జగ్గయ్యపేట నియోజకవర్గంలో మొదటి వాలంటీర్ రాజీనామా లెటర్ కావడం గమనార్హం.

నేషనల్ క్రికెట్ అకాడమీకి రాజేష్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : అస్సాం రాష్ట్రం గౌహతిలో ఇటీవల కాలంలో జరిగిన అండర్ 16 ఆలిండయా బిసిసిఐ గవర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించిన జగ్గయ్యపేటకు చెందిన నల్లపు రాజేష్ హాఫ్ స్పిన్ బౌలర్‌గా 30 వికెట్లు తీసుకున్నారు. దీంతో నేషనల్ క్రికెట్ అకాడమీకి రాజేష్ ఎంపికయ్యాడు. ఏప్రిల్ 18 నుండి మే 18 వరకు ముంబైలో శిక్షణ శిబిరంలో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా మంగళవారం నల్లపు రాజేష్‌కు యాసిస్ జాగర్స్ షూను మంగళవారం లైన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ బి.ఆర్.కె.ప్రసాద్ అందజేశారు. ఐదు సంవత్సరాలుగా పట్టణంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో బివి సాగర్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్రికెట్ అకాడమీ నేట్స్‌లో శిక్షణ పొందుతున్నాడు. పట్టణంలోని స్థానిక అమ్మని కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం సిఇసి చదువుతున్నాడు. నేషనల్ క్రికెట్ అకాడమీకి ఎంపికైన రాజేష్‌ను పలువురు అభినందించారు.

రాజేష్‌కు షూ అందజేస్తున్న దృశ్యం

ఆకాష్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్ ప్రకటన

- ఇంజినీరింగ్, మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ విద్యా సంవత్సరం అడ్మిషన్ల కోసం ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్‌ను నిర్వహిస్తున్నట్లు ఆకాష్ అసిస్టెంట్ డైరెక్టర్ సి హెచ్.నరేష్ అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల ఆకాష్ ఇనిస్టిట్యూట్‌లో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇన్‌స్టాంట్ అడ్మిషన్ కమ్ స్కాలర్‌షిప్ టెస్టు పేరుతో మెడికల్, ఇంజినీరింగ్ ఫౌండేషన్ కోర్సుల్లో ప్రవేశాలకు 90 శాతం వరకు స్కాలర్‌షిప్‌ను అందించనున్నట్లు తెలిపారు. అమరవీరులు, రక్షణ రంగ సిబ్బంది, తీవ్రవాద ప్రభావిత వ్యక్తుల పిల్లలకు అదనపు రాయితీ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. తాము నిర్వహించే స్కాలర్‌షిప్ పరీక్ష ద్వారా విద్యార్థులకు తక్షణ స్కాలర్‌షిప్, ప్రవేశం లభిస్తుందన్నారు. 8 నుండి 12వ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించే ఈ పరీక్ష ఆన్‌లైన్ విధానంలోనూ, ఆఫ్‌లైన్‌లోనూ ఉంటుందన్నారు. అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేయించుకున్న తరువాత వారికి ఇచ్చే తేదీల వారీగా 60 నిమిషాల పాటు ఉంటుందన్నారు. 2014లో ప్రారంభమైన ఈ స్కాలర్‌షిప్ పరీక్ష ద్వారా ఇప్పటి వరకు 75 వేల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరిందని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆకాష్ పీఆర్ హెడ్ వరుణ్ సోనీ, ఏపీ ఏరియా సేల్స్ హెడ్ ఈ.రవికిరణ్, బ్రాంచ్ హెడ్ గోపీ గుంటి తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపెయిన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వేసవి సందర్భంగా ప్రతి ఒక్కరికీ చల్లని పానీయాన్ని అందించే సెవెన్‌అప్ సరికొత్తగా సమ్మర్ క్యాంపెయిన్‌ను ఆవిష్కరించినట్లు సంస్థ మార్కెటింగ్ లీడ్‌హెడ్ శైలజా జోషి తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. వేసవి ఉక్కబోత సమయంలో తాజాదనంతో పాటుగా సెవన్‌అప్ సరికొత్త పానీయాన్ని అందిస్తున్నామన్నారు. నూతన ప్రచార కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్‌లుగా రణబీర్ కపూర్, రష్మిక మందన్న ప్రచారకర్తలుగా వ్యవహరించనున్నారని తెలిపారు. సూపర్ డూపర్ రిఫ్రెషర్ పేరుతో నూతన ప్రచారం ద్వారా వినియోగదారులకు తెలియచేస్తున్నామని తెలిపారు. అలాగే రానున్న కాలంలో నూతన ప్రచారం ద్వారా ప్రజలకు చేరువకానున్నట్లు తెలిపారు.

నగరంలో పారిజాత పర్వం చిత్ర బృందం

19న విడుదల

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడ నగరంలో పారిజాత పర్వం చిత్ర యూనిట్ సందడి చేసింది. చిత్ర ప్రమోషన్‌లో భాగంగా మురళి ఫార్చ్యూన్ హోటల్ రోడ్డులోని ఒక హోటల్లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో హీరో చైతన్యరావు మాట్లాడుతూ కిడ్నాప్ కామెడీ డ్రామాతో పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని తెలిపారు. ఒక కిడ్నాప్ ఇతివృత్తంగా ఈ చిత్రం సాగుతుందని చెప్పారు. ప్రముఖ నటులు సునీల్ ఈ చిత్రంలో ఒక మంచి పాత్రలో కనబడతారని, ఆయన పాత్ర ఈ చిత్రానికి హైలైట్‌గా ఉంటుందని వివరించారు. హీరోయిన్ శ్రద్ధాదాస్ పలు క్యారెక్టర్లలో నటించిందని ఈ చిత్రంలో ఆమె నటన ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చెప్పారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 19న థియేటర్లలో రిలీజ్ కానుందని ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని ఆయన కోరారు. అనంతరం హీరోయిన్ శ్రద్ధ దాస్ మాట్లాడుతూ కిడ్నాప్ డ్రామాతో చిత్రం ప్రారంభమవుతుందని ఇందులో కామెడీ సన్నివేశాలు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తాయన్నారు. తిరుపతి నుంచి తమ చిత్ర ప్రమోషన్ ప్రారంభించామని చెప్పారు. చిత్ర ప్రమోషన్‌లో భాగంగా కళాశాల విద్యార్థులతో ముచ్చటించిన సమయంలో వారి నుంచి వచ్చిన స్పందన ఎంతో ఆనందంగా ఉందన్నారు. చిత్రంలో ప్రముఖ నటులందరూ నటించారని ప్రేక్షకులు తమ చిత్రాన్ని వీక్షించాలని కోరారు. తెలుగులో ఒక వెబ్ సిరీస్‌తో పాటు, రెండు చిత్రాల్లో నటిస్తున్నట్లు ఆమె వివరించారు. అనంతరం ప్రముఖ కమెడియన్ వైవా హర్ష మాట్లాడుతూ ఈ చిత్రంలో వచ్చే హాస్య సన్నివేశాలు ప్రేక్షకులను ఎంతగానో నవ్విస్తాయని తెలిపారు. ఇప్పటివరకు ఇలాంటి కామెడీ కిడ్నాప్ డ్రామా చిత్రం రాలేదని ఈ చిత్రాన్ని ప్రేక్షకులు తప్పక వీక్షించాలని కోరారు. దర్శకుడు సంతోష్ కంభంపాటి మాట్లాడుతూ గతంలో ఎన్నో కిడ్నాప్ కామెడీ చిత్రాలు వచ్చాయని ఈ చిత్రం పూర్తి స్థాయి భిన్నంగా ఉంటుందన్నారు. ప్రతి సన్నివేశం ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తుందని హాస్య చిత్రాలు కోరుకునే ప్రేక్షకులు తమ చిత్రాన్ని వీక్షించి ఆనందించవచ్చని ఆయన తెలిపారు.

నోటి సంరక్షణపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నోటి సంరక్షణలో అగ్రగామిగా ఉన్న కోల్గేట్ పామోలివ్ పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంస్థ రీజనల్ హెడ్ ఎం.శ్రీవాస్తవ తెలిపారు. నగరంలోని సంస్థ రీజనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. నోటి పరిశుభ్రత పరిష్కారాలను అందించేందుకు కొత్త కొలమానాలను కోల్గేట్ యాక్టివ్ సాల్ట్‌ను విడుదల చేశామని తెలిపారు. కొత్త కోల్గేట్ యాక్టివ్ సాల్ట్ నోటి సమస్యలను ప్రారంభ దశలోనే తొలగించేందుకు మెరుగైన, మరింత శక్తివంతమైన ఫార్ములాను పరిచయం చేసినట్లు తెలిపారు. సాల్ట్‌ను ఏవిధంగా వినియోగించాలనే దానిపై ప్రజలకు విస్తృత అవగాహనా కార్యక్రమాలను నగరంలోనూ, వివిధ ప్రాంతాల్లోనూ నిర్వహిస్తున్నామని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.